Regd. No. H. NL. 18.

50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 30-5-1980

M. B., B. S.
B. Tech
entrance

1st Batch From 26-5-80

Raju Tutorials
Near V. R. College
NELLORE Phone : 1843

ప్రజాశక్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 22

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 849
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో దయాగ్రాములను కాపీ తీసియివ్వబడును.

నెల్లూరు జిల్లాలో వడదెబ్బకు పదిహేను చావులు!

కట్టనుంచి రామలింగారెడ్డిగారు బెజవాడను 'బ్లేక్‌వాడ' అని చమత్కరించారట. ఈ వేసవిలో ఒక్క బెజవాడేకాదు; రాష్ట్రమంతా బ్లేక్ వాడగానే మండిపోతూంది.

నెల్లూరులో మాకుతెలిసి యింత ఎండ ఎప్పుడూ కాయలేదు. మాకేమిటిగ్ ఎవరిస్మృతిపథంలోనూ ఇంతటి ఎండలేవు. తపకు ఉగదెలిసి యింత ఎండ ఎరగనని ఒక పందు ముసలాయనన్నారు. ఎవ్వరో 114 డిగ్రీలు కాసేవరికి 'టండ్రా'లను కున్నారట; ఇంకేముంది కలియుగం సమాప్తం కాబోతూందని అన్నారట. అట్లాంటిది మొన్న శనివారం 118 డిగ్రీలు దాటిందంటే, బహుశా నెల్లూరు చరిత్రలో ఇంతే ఎండలుండవేమో; మిట్ట మధ్యాహ్నం పిలిలోకి తొంగిచూస్తే, ఇది నెల్లూరా, విజయవాడా అనిపిస్తూంది; ఇది ఎండా, మన ప్రతుపలంకొచ్చిన వండా అని

—కొరవ 7వ పేజీలో

ఇం. కాం. లోని వర్గాలు వీధిపోరాటానికి దిగాయా?

పార్టీ పదువు కడిగిపేస్తున్న కంకిపాడు సంఘటన

కృష్ణజిల్లా కంకిపాడు సంఘటన విన్న తర్వాత రాష్ట్రంలో ఇం. కాం. పార్టీరాజకీయాలు ఒక కొత్తమలుపుకు గురియవుతున్నాయా అనిపిస్తున్నది. ఆమధ్య వుమామూలుగాలేదు, సభ్యంగాలేదు, ఆరోగ్యంగాలేదు; అసహ్యంగా వుంది;

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిచేత తన సైజు కత్తిరించబడినప్పటినుండి సంజయ్ జండా ఎగురవేసిన తేలికైన తూకాల మంత్రి వాడెంద్ల భాస్కరరావు గారు బహిరంగ తిరుగుబాటు ప్రదర్శనమా అన్నట్లు కృష్ణజిల్లాలో వర్యటించడంచాడట. 25 తేది కంకిపాడు కార్యక్రమం, బ్రహ్మాండమైన ఉత్సవం, గొప్ప బహిరంగసభ అట. మంత్రిగారి మనుషులు వాటికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తుండే, వ్యతిరేకవర్గంవారు భంగం కల్గించడానికి ప్రయత్నించారట. ఉద్రిక్తవరిస్థితి ఏర్పడిందట. విజయవాడ-బందరు రోడ్డుమీద రాకపోకలుకూడా బంద్ అయ్యాయట. లాఠీచార్జిచేసి జనాన్ని తొంగించారట. ఐదుగుర్ని అరెస్టుచేశారు. 144 సెక్షన్ విధించబడింది. మంత్రిగారు మార్గాంతరాన విజయవాడ చేరుకున్నారట. ఇదీ సంగతి;

కృష్ణజిల్లాలో భాస్కరరావు వ్యతిరేకవర్గమంటే, మరోమంత్రి కోనేరు రంగారావుగారి వర్గంగా వుండాలి. 144 సెక్షన్

—కొరవ 7వ పేజీలో

పి. సి. టి. ఇండస్ట్రియల్
కార్పొరేషన్
మద్రాసు

*

మేము తయారుచేయు ఫ్రెంచ్ పాలిష్

బ్రైట్ లాక్ (నాన్ ఆల్కాహాలిక్)

*

ఆంధ్రప్రదేశ్ అంతకూ డిస్ట్రిబ్యూటర్లుగా


కిరణ్ & కంపెనీ

సంతపేట - నెల్లూరు.

ఫోన : 1768

వారిని నియమించినామని తెలుపుటకు
మిక్కిలి సంతసించుచున్నాము.

Save Petrol : 45 KM Per Litre
Rajdoot Alone Gives



Rajdoot DELUXE

— CONTACT —

PHONES : Off : 634, Res : 1704.

GOLD FIELDS

NO. 6 OLD POST OFFICE ROAD

NELLORE - 3

పురుషులందు పుణ్య పురుషులు వేరయా

మానభంగానికి గురైన మాధురిని ఆదరించినభర్త!

ఇంకొక మహత్తర ప్రాముఖ్యంగల సామాజిక మూల్యంగల ఉపాఖ్యానం వినిపించింది. ఐతే, దానిని అనేకమంది గమనించి వుండరు. అందుకోసం అందరి దృష్టికి ఆ విషయాన్ని తేవడమైనది.

అదేమనగా, మధుర అనే మహిళకు సంబంధించిన విషయం. ఆమెనుబంధించి, ఆమెపై బలాత్కారంగా పరి సంభోగించిన అంశంపై సుప్రీంకోర్టుదాకా వ్యవహారం వెళ్ళడం, తీర్పులో వచ్చిన ఒక చిక్కువల్ల మహిళాలోకంలో గొప్పఆందోళన కలగడం, ప్రదర్శనలకు దారితీయడం, దానిపై చీఫ్‌జస్టిస్ రిమార్కు - ఇవన్నీ పాఠకులకు ఎరికే. కాని, మధురభర్త ఉదారస్వీకారంగా ఆమెతో కాపురంచేస్తూ, దంపతులు హాయిగా వుంటున్నారు. పాపం ఆభర్తకు జరిగినదంతా తెలుసునో తెలియదో?-తెలిసే, అట్టిభార్యతో కాపురం సాగిస్తున్నారా?-అనే ఆవేదనతో కొందరు జ్ఞానసంపన్నులు ఒకనాడు పనిగట్టుకవెళ్ళి, జరిగినదంతా సవిస్తరంగా ఆయనకు తెలియజేశారు. ఆయన (చందూ) అంతావిని "ఇందులో ఆమె తప్పేముంది? అవలివారు దుర్మార్గులు. వారిచర్యలకు ఆమెకు శిక్షవిధిస్తారా?"-అని అనేసరికి దిగ్భ్రమజెంది, జ్ఞానబోధకులు వరారుచిత్తగించారు.

చందూ జ్ఞాని. సత్యకామ జాబాలి వృత్తాంతంలో ఈ చందోపాఖ్యాన్ని జతపరచి ఉపనిషత్తును పూరించవలసి యున్నది.

పురుషులలో పుణ్యపురుషులు వేరయా- అని అందుకనే అన్నారు కాబోలు! కాని, పుణ్యపురుషులు కొందరేగాక, సామాన్యమైన పురుషులుకూడా అట్టి చిత్తవృత్తిని అలవర్చుకున్నప్పుడే, మానవజాతికి సంస్కారం లభ్యమవుతుంది.

o o o

బహుగుణోపాఖ్యానం ఏవి తీర్చిందుకున్నాముగూడా! ఐతే అందులో ఒక్క అంశం అమూల్యమైనది. పార్టీలోనుండి వెలుపలికిరాగానే, హేమవతీనందన బహుగుణ తన పార్లమెంటరీ స్థానానికి రాజీనామా యిచ్చారు. మన తెన్నేటి ఇటువంటి సందర్భంలో ఒకపర్యాయం అప్లేచేశారు. ఇంకా కొందరు నడవడిని పాటించి, ఇట్లే చేశారు. వీరందరికీ మన ధన్యవాదములు. ఇది రానున్న వెలుగుబాటకు సంకేతం. ఈ ఒక్క అంశం విషయంలో- పార్టీలన్నీ, అవి నిజంగా పార్టీలయితే- ఒక ఒప్పందానికివచ్చి, ఈ నడవడిని పాటించడం ధర్మం.

చుండి జగన్నాథం

o o o

అఫ్ఘాన్ సమస్యకు, ఈ పంక్తులందే లోపల, ఏదైనా పరిష్కారం కుదిరివుంటుందా? మమ్మల్నడిగితే "అస్త్రియా- శరణంగచ్ఛామి, క్రయిస్ట్- శరణం గచ్ఛామి, తలస్థనీమలు- శరణం గచ్ఛామి" అంటే నిమిషంలో చిక్కు విడిపోతుంది.

ఈలోగా, కేవలం ఇస్లామీ రాజ్యాల కూటముల తీర్మానాలు, కేవలం కొన్ని అలీనరాజ్యాల హెచ్చరికలు ఆయారాజ్యాల సంతృప్తికోసం ఉపకరిస్తవేగాని, అఫ్గనీ ప్రజల విమోచనానికి విశేషంగా తోడ్పడవు.

రష్యారాజ్యపు అఫ్గనీ ఆక్రమణ- దురాక్రమణ దండయాత్ర మూలాన అంతరిలోనూ చీలికలువచ్చినవి. కమ్యూనిస్టుద్యమంలో విభజన వచ్చింది. యుగోస్లావియా, రుమేనియా అంగీకరించవు. ఇటలీ కమ్యూనిస్టుపార్టీ బహిరంగంగా ఖండించింది. చైనా సరేసరి. స్వేచ్ఛనుప్రేమించే ఏప్రజా ఏరాజ్యం రష్యా చర్యను సమర్థించలేదు. ఇరాకీ కమ్యూనిస్టుపార్టీ బలపరచే ఇరాన్ జాతీయ విమోచనోద్యమం (చక్రవర్తి పరిపాలను నిర్మూలించి ఉద్యమం) అఫ్గనీ విమోచనోద్యమాన్నే (రష్యాచర్యను పూర్తిగా విరసించి) బలపరుస్తున్నది. రష్యాలో సైంటిస్టు శాఖారోవ్ అభిప్రాయాన్ని మనమెరుగుదుము (సైబీరియాలో ఆయన ఎట్లా కాలక్షేపం చేస్తున్నాడో?)

అటువంటప్పుడు మానవరావాదులందర్నీ ఊర్పేవేదికద్వారా రష్యాచర్యను ఖండించవలసివుండెను. దానిని ముస్లిం సమస్యగా పరిమితంచేసి, ముస్లిం రాజ్యాలను సమావేశపరచి ఆ సమావేశాలకు ఇతరులను రమ్మనడం సరియైన వ్యవహారపద్ధతిగాదు.

క్రమేపీ, అన్ని దేశాలు మానవులదేశాలైపోవలెను. కొన్నిదేశాలలో కొన్ని

—కొరవ 8వ పేజీలో

ప్రతిఊరూ ఒక నిప్పులగుండంగా మారింది!

ఈవారం విశేషాలేవు; 'విశేషమే' వుంది. ఎక్కడ ఏ నలుగురు ఒకచోట చేరినా వచ్చేప్రస్తావన ఒకటే. ఒకవూర్లో కాదు, ఒక నగరంలోనూకాదు, రాష్ట్రమంతటా ప్రజలను కలచి, కలవరపరుస్తున్న సమస్యఒకటే. అది-ఎండలు.

ఇంకో మిరిమేళవు ఎండలు, మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ, ఎప్పుడూ ఎరగము. రోజురోజుకూ ఎండ విషజ్వరం పెరిగినట్లు, పెరిగిపోతూనేవుంది. థర్మామీటర్లో పాదరసానికి ఆరోహణ తప్ప, అవరోహణ వుండడంలేదు. ఇంతకుముందు విజయవాడ ఒక్కటే బ్లేజ్‌వాడ అన్పించుకొంటుండేది. ఇప్పుడు ఇతర ఏనగరమూ దానికి తీసిపోవడంలేదు. గుంటూరులో, గుంటూరు మిరపకాయలంటూకూడా తేలిపోతున్నది, ఎండల ముందు.

మామూలు, మాటనాలుగు డిగ్రీలతో మొదలైన వేసవి తీవ్రత ఇప్పుడు 118 డిగ్రీలదాకా ఎగబ్రాకింది. భద్రాచలంపైతేసరేసరి, 123 డిగ్రీలవరకు వుంటున్నది. విజయవాడ, రెండ్ల యువతల విజయవాడకాని, భద్రాచలంకాని ఇంత ఎండలు చవిచూడలేదు. ఇక నెల్లూరు, ఒంగోలువంటి పట్టణాలైతే వరి, పదిహేనేళ్ళ యువతల, ఇంకా పైనేమో ఈ ఎండలు అనుభవింపవు-దవు.

ఈ మిడసరపు ఎండలవల్ల జనజీవితం దుర్భరమూ, దుస్సహమూ అవుతున్నది. మధ్యాహ్నంపూట తలబయటపెట్టి చూడడానికిలేదు ముఖం మాడి, మసిబొగ్గ అవుతున్నది. ఎండలకుతోడు వేసవి గాడ్పులకూడా ఆరంభం కావడంతో అర్ధరాత్రి గడచినా సెగ, తాపం, తపన వల్లారడంలేదు. రాష్ట్రంలో ఇప్పటికి వడదెబ్బకుగురై దాదాపు రెండువందలమంది చనిపోయారు. ఒక్క ఖమ్మంజిల్లాలోనే, లెక్కకువచ్చిన వడదెబ్బచావులు 60 మించుతున్నాయంటే, ఇక ఈ వేసవి, ఎంత విలయతాండవం చేస్తున్నదీ అర్థం చేసుకోవచ్చు.

దీనికితోడు కరెంటు కొరత; కరువు. అది దుర్భరంగావుంది. రోజుకి మూడు నాలుగు గంటలకుమించి కరెంటు వుండడంలేదు. అదికూడా, కరెంటురాక, ప్రాణం పోక తెలియవన్నట్లుగా వుంది. ఎప్పుడు వస్తుందో, ఎంతసేపు వుంటుందో, అసలు వస్తుందోరాదో తెలుసుకోవాలంటో చిలక జోస్యమే శరణ్యంగావుంది.

సూర్యప్రతాపానికి బావులన్నీ బావురుమంటున్నాయి. గుక్కెడు తుప్పుకోను గుక్కెడు నీళ్ళు దొరకక ఊళ్ళకు ఊళ్ళే దాహంతో తపించిపోతున్నాయి. బావుల్లో,

ఈవారం విశేషాలు

దొరువుల్లో, గుంటల్లో, కాలువల్లో ఎక్కడా నీరులేదు; అన్నీ ఎండి బీటలువారిపోయి వున్నాయి. మెట్టప్రాంతాల్లో ప్రజలు వలస పోవలసిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. ఈ ఎండలు ఇట్లానే ఇంకొక వారం గనుక కొనసాగితే కరువు ఏర్పడి, వలస తప్పనిసరి అవుతుందేమో!

వేసవి తీవ్రత, వడగాడ్పుల జోరు, నీటికొరత, కరెంటు కరువు....వీటన్నింటికీ తోడు అగ్నిప్రమాదం సంభవించని వూరే కన్పించడంలేదు. రోజూఎక్కడో ఒకచోట ఇళ్ళు తగులబడుతున్నాయి. ఫైరింజన్లు ఒకమూలకు చాలడంలేదు. అవి పోయేలోగానే ఆస్తిసర్వం పరశురామప్రీతి చెందుతున్నది. కొన్ని కోట్ల రూపాయల ఆస్తి బూడిదై పోయిందిప్పటివరకు ఆస్తినష్టమేకాదు, జరుగుతున్న ప్రాణనష్టంకూడా కలవరపెట్టే స్థాయిలోవున్నది రాష్ట్రంలో దాదాపు 60 80 మంది మంటలబారినపడి మాడిపోయారు. వారి నిండుజీవితాలు అగ్నికి ఆహుతైపోయాయి.

—కొరవ 8వ పేజీలో



ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు.

జాండీస్ (పసిరికలు), లివర్ మరియు స్ప్లీను వ్యాధులకు-

జమ్మివారి లివర్‌క్యూర్



ఈతిగువ పేర్కొనబడిన పట్టణములలో

జమ్మివారి డాక్టరు ప్రతినెలా ప్రత్యేక తేదీలలో మకాంచేసి, పై వ్యాధులకు తగు సలహాలను, ఔషధములను యిచ్చెదరు. వారిని సంప్రదించి, వ్యాధి నివారణ పొందగలరు.

(1) నెల్లూరు 4 వ తేది పగలు 9 గం. నుండి 12 గం. వ. అజంతా హోటలు ట్రంకురోడ్డు

(2) తిరుపతి 5 వ తేది పగలు 9 గం. నుండి 12 గం. వ. పా. 2 గం. నుండి 4 గం. వరకు హోటల్ భీమాస్ అనెక్స్, రథంవీధి

— హెడ్ ఆఫీసు —
జమ్మి ఫార్మస్యూటికల్స్
—మార్కెటింగ్ డివిజను—
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
"జమ్మి బిల్డింగ్స్"
63, రాయపేట హైరోడ్, మదరాసు-600 004. ఫోన్ 72539
మీ రాకవాకాంక్షించు

విద్యుచ్ఛక్తి

విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి మరీ అధ్వాన్నమై పోయింది. ఏ క్షణంలో వుంటుందో, ఏ నిమిషంలో పోతుందో, ఎప్పుడు వస్తుందో, ఏమవుతుందో ఎవ్వరికీ తెలియదు. విద్యుత్ సరఫరాలో ఇంతటి హీనస్థితి మున్నెన్నడూ లేదు. విద్యుచ్ఛక్తి అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం కాని, విద్యుచ్ఛక్తి బోర్డు కాని చేసే గంభీరమైన ప్రకటనలు, ఇచ్చే అంకెలు కేవలం డంబమేనాఅన్పిస్తుంది. లేకుంటే ఈ దుస్థితి ఏమిటి?

విద్యుచ్ఛక్తి కొరత ఈ యేడు కొత్తేమీకాదు; ప్రతి వేసవిలో మా వుంటున్నదే. కేంద్రాలు పెరుగుతున్నా ఉత్పత్తి హెచ్చుతున్నా అది కాగితం మీద కనపడుతున్నదేకాని, అనుభవంలో పరిస్థితి యధాతథంగానే గోచరిస్తున్నది. ఎండాకాలంలో రిజర్వాయర్లు ఎండిపోవడం, జలవిద్యుదుత్పత్తి తగ్గిపోవడం ఈ సంవత్సరమే కొత్తగాదు. అటువంటప్పుడు కొరతను పూడ్చుకోడానికి, పరిస్థితి మరీ క్షీణించకుండా కాపాడడానికి, ఈనాటి శోచనీయ స్థితి ఏర్పడకుండడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకొని వుండవలసింది. కాని విద్యుచ్ఛక్తి బోర్డుకు అటువంటి తలంపే కలిగినట్లు లేదు.

విద్యుచ్ఛక్తి కొరత మనరాష్ట్రానికొక్కదానికే పరిమితమైంది కాదనే మాట వాస్తవమే. అన్నిరాష్ట్రాలు మనలాగనే, కొన్ని మనకంటే ఎక్కువగానే, కొరతతో అస్తవ్యస్తమవుతున్నాయి. కాని ఉత్పత్తిలో మన రాష్ట్రానికి, ఇతర రాష్ట్రాలకు కొంతభేదంవుంది. కర్నాటకవంటి రాష్ట్రాలలో ఎక్కువభాగం జలవిద్యుచ్ఛక్తే; మరికొన్నింటిలో థర్మల్ విద్యుదుత్పత్తిమీద ఆధారపడినరాష్ట్రాలు వర్షాలు తక్కువైనపుడు వేసవిలో కొరతను గురికావడం సహజం; పరిస్థితి ప్రకృతి ఒడి నమే కాని, మానవుడిచేతిలో ఏమీ వుండదు. కేవలం థర్మల్ ఉత్పత్తి మీద ఆధారపడినరాష్ట్రాలు యాంత్రిక లోపంవల్ల ఏర్పడేతాత్కాలికంగా కొరతకు గురికాకతప్పదు. కాని మన రాష్ట్రంలో ఆరీతిగా దాదాపు సమానమైన ఉత్పత్తిస్థితిలో వున్నాయికాబట్టి, సమర్థంగా నిర్వహించుకోగలిగితే, ఎక్కువ కొరతలేకుండా కాపాడుకోవచ్చు. కనీసం ఈనాటి దుస్థితిని నివారించుకోవచ్చు. ఉత్పత్తి పెరుగుతున్న కొలదీ, కొరత ఎక్కువవుతున్నదంటే విద్యుచ్ఛక్తిబోర్డు అసమర్థతే కారణమని చెప్పకతప్పదు.

గత రెండుసంవత్సరాలలో విద్యుచ్ఛక్తికొరతవుందికాని, కటకటలేదు. అటువంటిది ఈ సంవత్సరం తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందంటే. 'గ్రిడ్' విఫలమయ్యేదశకు చేరుకున్నదంటే, అది స్వయంకృతమే అయివుండాలి. గత సంవత్సరంకంటే విద్యుదుత్పత్తి పెరిగింది: విజయవాడ, నాగార్జునసాగర్, మరికొన్ని ప్రాజెక్టులు ఉత్పత్తిని ప్రారంభించాయి. ఆదిత్పత్తి కొన్ని వందల మెగావాట్లు. అటువంటప్పుడు కొరత అంతఎక్కువగా వుండివుండకూడదు; కాని కటకటతీవ్రమైనదంటే దానికర్థంత విద్యుచ్ఛక్తి బోర్డుదే.

కొత్తగూడెంలో ఎప్పుడూనిపంతే. అక్కడ వున్నవన్నీ దేశీయమైన యంత్రాలుకాదు; దాదాపుసగం ఉత్పత్తిచేసే యంత్రాలు విదేశాలనుండి దిగుమతి చేసుకున్నవి దేశీయ యంత్రాలు లోపభూయిష్టమైనవనుకుంటే, విదేశీయంత్రాలు సమర్థంగాపనిచేయాలిగదా? వాటి ఉత్పత్తి పూర్తిగా వుంటున్నదా? విజయవాడలో ప్రారంభమైన థర్మల్ స్టేషన్ నెలకేమూలబడింది. ఆదీరాణత హెవీఎలక్ట్రికల్‌వారి లోపమా? విషయజ్ఞాలు థర్మల్ కేంద్రాలవిఫలతకు కేవలం యాంత్రిక లోపమే కారణం కాదని, నిర్వహణలో జాగ్రత్త, ముందుచూపు, సమర్థత లోపించడమేననిఅంటున్నారు. వేసవి కొరతను దృష్టిలో పెట్టుకొని, థర్మల్ కేంద్రాలలోని యంత్రాలను ఆరోగ్యకరమైన పరిస్థితిలో వుంచుటకు చర్యలు తీసుకొని వుంటే, ఈ పరిస్థితి ఏర్పడి వుండేదే కాదంటారు. అట్లనే, తనకు మాలినధర్మంగా రిజర్వాయర్లలోని నీటిని అర్పపెట్టి ఇతరరాష్ట్రాలకు గొప్పకోసం విద్యుచ్ఛక్తి సరఫరా చేయకుండా, నీటిని పొదుపుచేసివుంటే, జల విద్యుదుత్పత్తికూడా ఇంతగా తగ్గిపోయి వుండేదికాదంటారు. ఇవి సాంకేతికంగా పరిశీలించి తేల్చవలసిన సమస్యలు, సామాన్యుడికి కనపడేది విద్యుచ్ఛక్తి బోర్డు ఘోరంగా విఫలం కావడమే.

విద్యుచ్ఛక్తి కటకటతో అన్ని రంగాలు స్తంభించిపోయేస్థితికివచ్చాయి. పరిశ్రమలు మూలబడ్డాయి; పోసిన నారు ముదిరిపోతూ నాట్లకు అవకాశం లేక రైతు దిక్కుతోచని స్థితిలో వున్నారు; టవున్లలో, రక్షిత మంచి నీటి పథకాలున్న గ్రామాలలో నీటికి అల్లాడవలసివస్తున్నది. ఇక గృహస్థుల చీకటిబాటల బాధలకు సరే సరి. ఇంక కొన్నిరోజులు ఎండలు ఇట్లనేవుంటే, వర్షం కురవకుంటే పరిస్థితి ఎంత విషమంగా వుండబోతుందో ఊహించలేకున్నాము. దేవుని ప్రార్థించడంతప్ప ఇంకేమీచేయలేని నిస్సహాయస్థితి. ★

పోలీస్ నిద్ర మేల్కొంటుందా?

జిల్లాలో దొంగలబెడద మితిమీరుతున్నది. మరీ పల్లెల్లో ప్రజలు ప్రాణాలు పిడికెట్లో పెట్టకొని బ్రతుకుతున్నారు.

కావలిలో నెలరోజులనుంచీ రోజూ దొంగతనాలే; అవి దొంగతనాలుకావు,దొరతనంగా జరుగుతున్న దోపిడీలు. బహిరంగంగా తలుపులు పగులగొట్టి, ఆ చెక్కలతోనే ఇంట్లోవాళ్ళ తలలు బద్దలుగొట్టి ఉన్నదంతా ఊడ్చుకొనిపోతున్నారు. ఇంత బరితెగించి దొంగతనాలు జరుపుతుంటే, పోలీసులుమాత్రం నిమ్మకునీరెత్తినట్లు కాలం గడుపుతున్నారు. దొంగలను పట్టుకోకపోతే పోయారు, కనీసం దొంగతనాలను కూడా నివారించలేకపోతున్నారు.

కోవూరు, ఆత్మకూరు తాలూకాలలో కూడా దోపిడీలు విచ్చలవిడిగా, విశృంఖలంగా జరిగిపోతున్నాయి. నెల్లూరుటౌన్‌లో అంతగా లేవుగాని, చుట్టుప్రక్కల పల్లెల్లో మాత్రం తరచు దొంగతనాలు జరుగుతున్నాయి.

ఈ నెల, రెండునెలల కాలంలో ఇన్ని చోట్ల, ఇన్ని దొంగతనాలు జరిగితే, ముచ్చటకోసమైనా ఒక్కదొంగను పట్టుకున్న పాపానపోలేదు పోలీసులు. అంత అసమర్థంగా, అలక్ష్యంగా వ్యవహరిస్తున్నది. పోలీసుల ఈ నిర్లక్ష్య ధోరణివల్ల పల్లెలు ప్రాణాలు పిడికెట్లో పెట్టుకొని, శివరాత్రిజాగారంచేస్తున్నారు. తమకురక్షణ లేకుండా పోతున్నదన్న ఆందోళన, భీతి వారిలోచోటు చేసుకొంటున్నాయి.పోలీసుల పట్లవిశ్వాసంపూర్తిగా సడలిపోతున్నది.ఇది ఆరోగ్యకరమైనస్థితి కాదు. ఎస్. పి. జిల్లాలోని పోలీసుల నందరినీ నిద్ర మేల్కొల్పడం, ప్రజలలో కోల్పోయిన నమ్మకాన్ని పునరుద్ధరించుకోవడం అవసరం.

జనవాణి

నెల్లూరు —ఆర్. చంద్రశేఖరసింగ్

హాస్టల్ లేదు!

నెల్లూరులో పాలిటెక్నిక్‌కు అనుబంధంగా ఒక హైస్కూలుంది. అది 8 వ తరగతి నుండి ప్రారంభమవుతుంది; అందులో ప్రవేశం లభించినవారికి పాలిటెక్నిక్‌లో సీటు దొరికే అవకాశం వుంటుంది. ఐతే ఈ హైస్కూలుకు హాస్టల్ లేకపోవడం పేదవిద్యార్థులకు అసౌకర్యంగావుంది. పాలిటెక్నిక్ వంటి జీవనోపాధి చదువులు పేదవారికోసమే కదా? ఈ హైస్కూలుకొక హాస్టలుంటే, దూరప్రాంతాలనుండికూడా విద్యార్థులు రాగల్గుతారు. హాస్టల్ లేనందువల్ల ఇప్పుడీ హైస్కూలు నెల్లూరు, పరిసరాలకే ఉపయోగపడ్తూంది. మరి దూరప్రాంతాల్లోని పేదవిద్యార్థుల సంగతేమిటి? వారికోసమైనా ఒక హాస్టల్ ఏర్పర్చవచ్చుగదా?

నాగులవెల్లటూరు —ఎం. శ్రీనివాసరావు

యూనియన్లో చేరండి!

తపాలాశాఖలో ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ ఉద్యోగులుగా వున్న దాదాపు మూడున్నరలక్షలమందికి ఇంతకాలం యూనియనంటూ లేకపోవడంవల్ల సరైన గుర్తింపు లేకపోయింది; సమస్యలు తీరలేకపోయాయి. ఇటీవల జాతీయస్థాయిలో 'భారతీయ ఎక్‌స్ట్రా డిపార్టుమెంటల్ పోస్టల్ యూనియన్' ఏర్పడి, ఉద్యోగులకు కొండంత అండగా నిలుస్తూంది. నెల్లూరు డివిజన్‌లోకూడా ఈ యూనియన్ ఏర్పడింది; స్థానిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తూంది.

జిల్లాలోని ఇ. డి. ఉద్యోగులందరూ ఈ యూనియన్‌లోచేరి, తమ సమస్యలు పరిష్కరించుకోడానికి సమష్టిగా ప్రయత్నించాలని మనవి. త్వరలో మార్కాపురంలో జరగబోయే రాష్ట్రమహాసభలో కేంద్రమంత్రి శ్రీ స్టీఫెన్‌కు మన ఇబ్బందులు తెలియపర్చాలి. అందుగ్గాను ఇ. డి. ఉద్యోగులు తమ సమస్యలను. ఆలిపార్యాంశ నెల్లూరు డివిజన్ యూనియన్ శాఖకు తెలియజేయాలి.

నెల్లూరు —వల్లూరు మాధవరావు ★

యాభయ్యేళ్ల చెంగన్న హాస్టలును నిలబెట్టండి!

"నెల్లూరులో రెండు సంస్థలు" నెంకొన బోతున్నాయని అంటూ (మే 9) వాటిని ప్రస్తుతానికి సుంకు చెంగన్న హాస్టల్ భవనంలో ఏర్పరుస్తారని రాశారు. చెంగన్న హాస్టల్ యాభయ్యేళ్ళ చరిత్ర గల్గిన సంస్థ.

1927 నవంబరులో వచ్చిన 'పెద్ద గాలివాన' లో తల్లిదండ్రులను పోగొట్టుకొని అనాథలైన పసిబిడ్డలకోసం ఏర్పడిన అనాథశిశుశరణాలయం ఇది. దీనికి సుంకు చెంగన్నగారు మునిసిపాలిటీ నుండి కొంత స్థలం లీజుకు సేకరించారు; దాతల సహాయంతో మంచి భవనాలు నిర్మించారు. ఈ శరణాలయానికి అనుబంధంగా 1930 లో ఒక ప్రాథమిక పాఠశాల స్థాపింపబడింది. అది క్రమంగా పెరిగి, ఇప్పటికి అప్పర్ ప్రయిమరీ పాఠశాలం అయింది. ఈ పాఠశాలలో ఇప్పుడు ఆరువందలమంది విద్యార్థులున్నారు; పదముగ్గురు ఉపాధ్యాయులున్నారు.

1969 లో చెంగన్నగారు మరణించిన తర్వాత ఈ స్కూల్‌కు ఆయనపేరు పెట్టారు. 1973 లో వెల్ఫేర్ హాస్టళ్ళను ప్రభుత్వం స్వయంగా నడపడానికి నిశ్చయించినప్పుడు, ఈ శరణాలయంలోనే హాస్టళ్ళను నడుపుకొనడానికి అనుమతి ఇచ్చారు. అందుకు కారణం- హాస్టల్ లేకపోతే స్కూల్ నడవదు; హాస్టల్ విద్యార్థులపైనే స్కూలు ఆధారపడి వుంటుంది.

నిధులు లేకపోవడంవల్ల ఈ పాఠశాలను మునిసిపాలిటీకిఅప్పగించాలని కమిటీ

మేము-మీరు

నిర్ణయించింది. ఈప్రతిపాదన ప్రభుత్వం ముందుంది. ఇంతలో శ్రీల పాలిటెక్నిక్ ఈభవనంలో నెలకొల్పబోతున్నారనే వార్త వచ్చింది. శ్రీల పాలిటెక్నిక్, సేవాసదన్ వంటి సంస్థలు నెల్లూరులో నెలకొల్పడం సంతోషించదగిన విషయమేకానీ, వాటికోసం ఒక పురాతన సంస్థను బలిచేయడం ఆరువందలమంది విద్యార్థులు, పదముగ్గురు ఉపాధ్యాయులువున్న పాఠశాలను తరలించడం మంచిదా? ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు సంఖ్యనుబట్టి టీచర్లకు జీతాలు ఆధారపడివుంటాయి. అంటే, విద్యార్థులు స్కూలుకు హాజరైతేనే టీచ

—కారం 7వ పేజీలో

రెండు ఇళ్ళు అమ్మకం

నెల్లూరు బాలాజీనగర్‌లో డోర్‌నంబరు 22-24ఎ. దాని ప్రక్కనేవున్నఇల్లు. మొత్తం రెండు ఇళ్ళు

50 అంకణముల స్థలంలో 18 1/2 అంకణముల స్లాబ్ కట్టుబడి

50 అంకణముల స్థలంలో 25 అంకణములు క్రింద, 2 అంకణములుపైన స్లాబ్ కట్టుబడి

అమ్మబడును

వివరములకు :- ఫోన్ 1613

ESTD.. 1974 RSD., PHONE., 2319.

యం.బి.బి.యస్. ఎంట్రెన్స్..

యూనివర్సల్ కాలేజి..

రాయాజీవీధి - నెల్లూరు.

హాస్టలు వసతులతో 31-5-80 నుండి ప్రారంభం.

M. AROGYAM, M.A., Litt. PRINCIPAL.

గ్రంథ సమీక్ష

బహుభాషా పరిశ్రమ, బహు గ్రంథములతో గాఢమైన పరిచయం, బహుముఖమైన ప్రజ్ఞాపాటవం, విశేష లోకజ్ఞత ఉత్తమరచయితగా కీర్తిసిద్ధి-కవితాసభలోకి ఆలస్యంగా వచ్చామని వారంటున్నా డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారికి ముందువరుసలోనే భద్రాసనం కల్పించాయి.

కాలవాహినితర్వాత కదలివచ్చింది సాహిత్యసుందరి. 23 ఖండికలున్న ఈ కమనీయ కవితాసంపుటిలో కథ పాత్రలయినా కథనపై ఖరి క్రొత్తదై శకుంతల రసికహృదయాలను ఆకర్షిస్తుంది. అనాటి యతివృత్తములో ఈనాటి పోకడలు విరివిగా కుదుర్చుకున్నవి గనుకనే 'ఏటుంటే ఏంతగా వుంటుందికథ'.

అన్నీవదలి అరణ్యాలచేరినా కామం మాత్రం బుద్ధులను వదలదట. ఎవరెన్ని శిఖరమెక్కి- తెందానాటినట్లు గర్వంతాల్చి మేటి విజయపతాకను ఎగరేసిందట, ఇంద్రుడు పెదావంటూ అరి సురలందరినీ సురాపానగోష్ఠులకు ఆహ్వానించాడట.

శకుంతల తారుణ్యంవర్ణిస్తూ "దేహ తటమున నవతరంగాలు ఆరినాయి. శిరోజాలు చీకటి వాగులయ్యాయి" అంటారు. తెనాలిరామకృష్ణుడు ఇట్లే—
"కలిలాలకములు చీకటిప్రోగు లగునైన చంద్రికా ధ్యమల్ చిత్తగతులు"
"మొలక చీకటి జలజలరాల్పగారాదె నెలలు మించిన పిరి కురులయం"

అని అభివర్ణించాడు. ప్రాత క్రొత్తల మేలుకలయికగా యిట్టివెన్నో వుదాహరణలు ఈ కావ్యసంపుటినుండి చూపవచ్చు. "తిమిరగగనావ శుక్రతారనుండె మాలినిశిరమున శకుంతలను దర్శిస్తాడు దుష్యంతుడు. ఏకాంతమున నర్మభాషలు పలికి, కన్నులరగిలిపి, చేయిపట్టి అదిమి మెల్లగా కౌగిట చేర్చుకుంటాడు.

"సంధ్యాంధకారాలు విచిత్రములయ్యాయి. మోసులెత్తి నవానురాగలతలు మొగ్గలుతొడిగాయి"

ఇంతకు మించి ఆ దంపతుల రహః కేళిని ఆయన వర్ణించరు. ఇది నాగరకపద్ధతి. కూర్చిన ఉపమాద్రవ్యమూ ఎంతో మనోజ్ఞములో రసజ్ఞులకు చెప్పనవసరము

సాహిత్య సుందరి

[రంగుల ముఖచిత్రముతో డెమ్మి సైజులో 80 పుటలుగల సాహిత్య సుందరి వెల ఆరురూపాయలు. ప్రతులకు- ఆంధ్ర సాహిత్య పరిషత్తు, తిలక్‌రోడ్డు. హైదరాబాదు.]

లేదు. ముక్కు-మీదికోపము నాలుకమీదికి తెచ్చుకొని దుర్వాసుడు శకుంతలను శపిస్తాడు. ఈయన పాపను దీవిస్తూ పెద్దయ్యాక సుఖముగ బ్రతకాలి; ఏడుకు వెయ్యిన్ళు వుండాలి అని మరొకచోట వ్రాస్తారు. ఇందు కెంతో శక్తికావాలి. శకుంతల కొడుకు భరతుడు ఏ గొప్ప పనులు చేశాడో ఏమేళ్ళు చేసి ప్రజలకు క్షేమం కూర్చాడో తెలియదు. మనకు తెలిసిందంతా రామాయణంలోని భరతుడు. అతని పాలైన రామునికన్న ఎక్కువ పత్యాగం చేశాడు. ఉదాత్త చరిత్రుడీ భరతుడు. ధర్మనిష్టా గరిష్ఠుడీ భరతుడు. ఇతని వల్లనే మన దేశమునకు భరతఖండం, భరతవర్షం అని పేర్లు వచ్చాయి, రాముడి పేరుతో రాజ్యం, భరతుడి పేరుతో దేశం అంటూ సాంప్రదాయిక సిద్ధాంత వచన ప్రవాహ గతిని మార్చి శకుంతలను బాల్యంలో కణ్వుడు పెంచితే, యౌవనంలో కాళిదాసు పోషించాడని కవికుల గురువుకు కైమోడ్పు నర్పిస్తూ కథను ముగిస్తారు. సాహిత్య సుందరికి ఈ శకుంతల మణిమకుటం.

అవివాహిత, నిరుద్యోగ యువతి, నటీమణి, పెండ్లికూతురు, వైధవ్యం కేవలం ఊహనుండి పుట్టిన రచనలుకావు' పేటలో వైధవ్యం గుండెనుపిండుతుంది. పెళ్ళైన మూడేళ్ళకే భర్తను కోల్పోయి అప్పటికి ఏడాది కూతురున్న ఒక పంపన్న తరుణీమణి కరుణామయ జీవితం కంటనీరు తెప్పించేటట్లు చిత్రింపబడింది. ఆమె నవ్వులు లేని ప్రేమతో బిడ్డనుపెంచుతుంది. 'తల్లి కానరాని వగపునీడల క్రింద' ఆబిడ్డ పెరుగుతుంది. తన పెళ్ళికి రమ్మని అమ్మాయి ప్రార్థేయపడితే అమ్మ మొగం త్రిప్పుకొని కళ్ళనీరు తుడుచుకుంటూ 'నేను రాకూడదు తల్లీ' అని కడపటి మాటగా చెప్పుతుంది. పరే పరిణయ మంగళ వేషాలతో వధూవరులు ఆమెవద్దకు వచ్చినప్పుడు తొలిసారిగా సంతోషాన్నిచూపుతూ రెండు ఆనందాశ్రువులు రాలుస్తుంది. ఈ సన్నివేశం 'ఎండ, వాన దోబూచులాడుతున్న'ట్లనిపించిందని అంటారు. కరుణారస చిత్రమునందును, శృంగారరస పోషణమునందును వీరు సమానచాతుర్యము ప్రదర్శిస్తారు.

పెరటిలో సన్నచెట్టుకు ఎగ్రబ్రాకిన తీగ దాని వినాశానికి ఎట్లుకారణమైనదో 'లత'లో వివరించబడింది. పెరటిలోనున్న వృక్షకము ఎండలో, వానలో తపస్సుచేసే మునికుమారునివలె వుండేదట. ప్రక్కనే చిన్నతీగమొక్క మొలిచింది. లేయెండ వేడిమిలో, చీకట్లమంచులో వాటికి స్నేహం కుదిరింది-అంటూ వాటిప్రేమ పరిణామ దశలను అత్యద్భుతంగా వర్ణిస్తారు. లత తన్నులాలించి పాలించిన తరువును క్రమ్మింది. అది చెట్టుకు ఊపిరాడని పరిస్థితి అయ్యింది. చివరకు భూతలశయనుడైన భర్త శవముపై బిందులు ద్రొక్కి పెళ్ళికూతుర్ని ఇదేమి న్యాయమని అడిగితే- బంహీనుడు భర్త నా కౌగిట మరణించాడు; బలవంతుల కౌగిటిలో నేను చచ్చుటకు సంసిద్ధం అని వెటకారంగా నవ్వుతూ జవాబిస్తుంది.

వాడు వుంగరాల జుట్టువాడు రంగైన మగవాడు; వాడి మొలలో వున్నది వచ్చల

—కొరవ 10వ పేజిలో

ఆంగ్లో ఇండియన్- డాక్టర్ చంద్రశేఖరం!

(క్రీ. శ. 2080 మే నెల)

—భైరవరసు త్రివిక్రమరావు

చరిత్రకారు లిప్పుడే ఈ
ధరిత్రిలో వెయ్యేళ్ళ క్రితం
ఒక నాటకావారి జీవించినట్లు
ప్రభుత్వపు గుర్తింపులేక
కాటకావారిగా కుమిలినట్లు కనుగొన్నారు.

క్రిమిభ్రష్టమైన అనేకానేక
పుస్తకాల దస్త్రాల పొరలులనుండి
విచిత్రమైన వాలకాలలో
తొంగిచూస్తున్న వారి పటాలు
ఆయన ఏ దేశ వాసుడో
తెల్పమినికి నిరాకరిస్తున్నయి।

యుగానికొక అవతారం ఎత్తే
మాయానాటక సూత్రధారి కంటే
స్టేజిపై క్షణానికొక రూపం దాల్చే
ఈ 'మానో' నాటక సూత్రధారి మేధావి అని తెల్పాయి.

తరువాత తరువాత బయల్పడ్డ అంశాలు-
పేరు- చంద్రశేఖరం- కనుక శైవుడని:
జీవించింది చెన్నపురిలో- కనుక మురుగ భక్తుడని
అవతరించింది సింహపురిలో- కనుక హరిహరనాథ భక్తుడని
వ్రాతలు ఇంగ్లీషులో ఉన్నందున బ్రిటీషు వాడని
"బిరిహోవ్యకం" తర్జన భర్జన
కాలగర్భంనుండి ఆవిర్భవించిన
బహు సమకాలిక మేధావుల కలాలు కన్న రాతల్లో
వారిని గురించిన వాక్యాలు లభ్యంకాలేదు,
బహుశా 'ఏకాంకిక' జీవితాన్ని గడపి చాలించివుంటారు.

అయితే వారి పేరుముందు "డాక్టర్" అని వుంది.
హోమియో- యునానీ- నేచురోపతి- ఆయుర్వేద డాక్టరో- లేక
ఆ కాలం కళావ్యాయామంతో
శాస్త్రీ స్త్రీ కళాహరిణితతో-
యశఃకిరీటాన్ని మోసిన "భారతమాత డాటరో"। అర్థంకాలేదు.

చివరికి నిర్ధారించిన దిది-
'డాక్టర్' అనేది ఆయనగారి ఇంటిపేరు:
ఇంటిపేరు డాక్టరు- పేరు చంద్రశేఖరం।
కనుక వీరు ఆంగ్లో ఇండియన్।

దేశసేవకు ఇంగితం లేక అంకితమై
తను గన్నతల్లి ఒడిన తావులేక
డెబ్బయ్యోవడిలోకూడా నిబ్బరం కోల్పోక
ఇబ్బందిపడుతూ- తబ్బిబ్బుకాక
దబ్బివ్వకుండా చప్పట్లు కొట్టే
దొరలమధ్య వేషతకాల వేసి
వీధి వీధిలో నిలుచున్నారు।

ఆ రోజు ఆయన అన్నం తినకుంటే
తిన నోచుకోలేకుంటే మనం కన్నీరు విడువనక్కర్లేదు.
చచ్చిన తర్వాత తిట్టే- పొగిడే
వచ్చని జాతి మనది।

నేడు వారి ఆత్మ శాంతించాలంటే-
మరణానంతర మహా నటనా పటనా చక్రవర్తి అని బిరుదిచ్చి
వారి ఊహాచిత్రపటాన్ని ఆవిష్కరిద్దాం।
ఆంగ్లో ఇండియన్ డాక్టర్ చంద్రశేఖరం-
జై। జై। జై।।।

వివాహం



గూడూరు, పరి ఐర్టిన్ ట్రేడింగ్ కంపెనీ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ ఇంద్ల సుబ్బయ్యగారి కుమారుడు
చిరంజీవి హేమచంద్రకుమార్
చెన్నూరు శ్రీ శ్రీకిరెడ్డి దశరథరామరెడ్డిగారి కుమార్తె
సౌభాగ్యవతి అనూరాధ
వివాహం ఈనెల 8 తేది గూడూరు సుందరమహల్‌లో వైభవోపేతంగా జరిగింది.

శ్రీ శివా కాన్వెంట్

ఇంగ్లీషు మీడియం

బృందావనం — నెల్లూరు

ప్రథమసంవత్సరం పూర్తిచేసుకొని ద్వితీయ సంవత్సరంలోకి అడుగిడుతున్నారు. LKG, UKG క్లాసులతో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ యివ్వబడును.

తే 2-6-80 ది నుండి క్లాసులు ప్రారంభం

కె. విమల B. A. B. L. కరెస్పాండెంట్
కె. విశాలక్ష్మమ్మ ప్రొప్రయిటరు

హరిజనుల వేధింపు- పట్టపువాళ్ల తెగింపు?

కోవూరు తాలూకా ఇస్కపల్లిలో పట్టపు వాళ్ళ వలగురు హరిజనులను హత్య చేయడం, పోలీస్ కాల్పుల్లో నలుగురు పట్టపువాళ్ళు నిహతులు కావడం గతవారమే కథవటివార్తగా ప్రకటించాము. తర్వాత గాయాలకు గురియైన మరొక హరిజనుడు, తూటాదూసుకపోయిన పట్టపువాళ్లలో ఒకరు ఆస్పత్రిలో మరణించారు. అంటే 23 తేది ఘర్షణలోకాని, పోలీస్ కాల్పుల్లో కాని ఇప్పటివరకు పదిమంది ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల్లో గాయపడి, గుంటూరు ఆస్పత్రిలో చేర్పించిన ఇద్దరు పట్టపువాళ్ళ పరిస్థితి ప్రమాదకరంగా వున్నదంటున్నారు.

ఈ వర్గాలమధ్య వైషమ్యం ఒక్క రోజులోదికాదు; హత్యలకు, కాల్పులకు దారి తీసిన ఈ ఉద్రిక్తతకూడా ఆకోజుకారోజు ఏర్పడిందికాదు. సంవత్సరాలపర్యంతంగా కొనసాగుతున్న వేధింపు పీడింపు అవమానం ఆవేదన ఆందోళన అణగిమణగి వుంటూ, అప్పుడప్పుడు రాజుకొంటూ, కుతకుతఉడుకుతూ చిన్న చిన్న ఘర్షణలుగా బయటపడుతూ, ఒక్కసారిగా బ్రద్దలైన అగ్నిపర్వతం ఇది. హరిజనులు, పట్టపు వాళ్ళమధ్య విద్వేష వైషమ్యాల వెనుక వున్న కారణాలు ఏమిటన్నది తెలుసుకున్నది ఇదీ.

> ప్రాణానికి ప్రాణం
> అన్నట్లుగా
> పదినిండు ప్రాణాలు
> హరీ అన్న
> ఇస్కపల్లి
> విషాదగాథ

ఇక్కడింకొకమాట, పట్టపువాళ్ళు పిరికివాళ్ళని, భయస్తులని, దుర్భరమైన గత్యంతరంలేనప్పుడుతప్ప ఇంతటి తెగింపుకు సాహసించరని అంటారు. అట్లనే ఇస్కపల్లి హరిజనవాడంటే చుట్టుప్రక్కల కొత్త హడల్ అట. మరొకటి: పట్టపు వాళ్ళలో ఆర్.ఎస్.ఎస్. ప్రవేశం, హరిజనులలో మార్క్సిస్టు ప్రభావం వున్నాయంటారు.

ఇక 23 తేది దారుణ హింసాకాండకు దారితీసిన పరిస్థితులుగా పేర్కొనబడేవివి: పట్టపుపాళానికి, హరిజనవాడకు కూతవేటు దూరం. అయితే ఇటీవల ఈ రెంటిమధ్య అనంతమైన అఘాతం ఏర్పడింది. పట్టపువాళ్ళు ఏపనికైనా ఇస్కపల్లికి రావాలి, హరిజనవాడగుండా రావాలి. బస్సుకుకాని, అంగడికికాని, మంచినీళ్ళకు కాని, చేపలమ్ముకోడానికికాని, కడకు సారాయిఅంగడికికాని హరిజనవాడకు తగలవలసిందే. హరిజనులు పట్టపువాళ్ళ చేపలబుట్టలు విలేస్తారట. బలవంతంగా తీసుకుంటారట; డబ్బులివ్వరట, ఇచ్చినాతిప్పితిప్పి మూడుచెరువుల నీళ్ళు త్రాగించి ఇస్తారట. అదీ పూర్తిగా కాదట! పట్టపువాళ్ళ స్త్రీలు మంచినీళ్ళకు వస్తే వారితో పరిహాసాలు పడడం, పవిటలు లాగడం, రాళ్ళు విసిరి పంటెలు పగులగొట్టడం.... ఈ అల్లరి చేష్టలు

—కొరవ 12వ పేజీలో



'పదాంజలి' ని స్వీకరిస్తున్న ఎన్. శ్రీరామమూర్తి. సమర్పిస్తున్న రసిక్, వెనుక బెజవాడ గోపాలరెడ్డి, ఆర్. ఎల్. రెడ్డి.

ఆరుద్ర కూనలమ్మకు రసిక్ 'పదాంజలి'

కూనలమ్మ ఆరుద్ర దిస్కవరీ. సమగ్రాంధ్ర సాహిత్య పరిశోధనలో కాబోలు ఒక బైప్రాడక్ట్‌గా కూనలమ్మ పదాలు వెలువరించారాయన. వదో ఏన్నోదో, పద్యాలు-

> "కవితారసపు జల్లు
> ఖడ్గాల ఘలుఘల్లు
> కరణాలకే చెల్లు
> ఓ కూనలమ్మా"

ఇట్లాంటివి. సమగ్రాంధ్ర సాహితీ సముద్ర మధనంలో ఆరుద్రకు లభించిన అమృతకలశమిది. ఎక్కడో మారుమూల, జానపద వాఙ్మయ చీకటికోనలో కుములుతున్న ఈ జానపదకన్యను వెలుగులోకి తీసుకరావడమేకాదు, ఆమెనొక ఆధునిక యువతిగాకూడా ముస్తాబుచేసి తెలుగు దేశానికి అందించాడు ఆరుద్ర.

ఆటుతర్వాత కూనలమ్మ 'రసిక్' రీ దిస్కవరీ అయింది! ఆరుద్ర దారిలో రసిక్' కూనలమ్మకు 'పదాంజలి' ఘటించాడు. ఒకటీరెండూ కాదు; కొన్ని వందల పదాలు రాశాడు, రాసినవన్నీ రాశికెక్కాయి; 'జమీన్‌రైతు'లో ప్రచురితమయ్యాయి. కొన్నిట్ని 'కూనలమ్మ పదాల'నే పేరుతో పుస్తకరూపంలో ప్రచు

—కొరవ 10 వ పేజీలో

సభలు & సమావేశాలు

మండుటెండలు : ఇళ్లమంటలు

ఒకప్రక్క మండుటెండలు మితిమీరి ప్రాణాలు తోడేస్తుంటే, మరొకవంక ఇళ్ల మంటలు కొంపలను బుగ్గిపాలుచేసి, కాస్త రాలను వీధిన పడవేస్తున్నాయి. దాదాపు ప్రతిరోజూ జిల్లాలో ఏదో ఒక మూల అగ్నిప్రమాదం సంభవిస్తూనే వుంది. భగవంతుడు చల్లగాచూడబట్టి జిల్లాలో ఎక్కడా ప్రాణనష్టం లేదుకాని, ఆస్తినష్టం మాత్రం లక్షల్లోనే వుంటున్నది.

19 తేది ఉదయం మినగల్లులో ఒక గడ్డివామి తగలబడి ఐదువేలు నష్టం వాటిల్లింది; మినగల్లులో 20 తేది ఇంకొక అగ్నిప్రమాదంలో పన్నెండువేల విలువ చేసే గడ్డివామి బుగ్గిపాలైంది. ఆదేరోజు

జిల్లా వార్తలు

సర్వేపల్లి హరిజనవాడలో 5 ఇళ్ళు కాలి బూడిదైనాయి; నష్టం 10 వేలట. 21 తేది నెల్లూరు తాలూకా రావూరులో 12 ఇళ్ళు పరశురామప్రీతి కెందాయి; 97వేలు నష్టం.

ఇవన్నీ స్వల్పనష్టంతో సరిపెట్టుకొన్న చిన్నచిన్న ప్రమాదాలు; 21 తేది కురుగొండలో ఒక పెద్ద అగ్నిప్రమాదం జరిగింది. మధ్యాహ్నం ఒంటిగంటకి ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫారం నుంచి నిప్పురవ్వలు వచ్చిపడి, క్రిందనేవున్న 15 ఎకరాల చెరకు తోటను బూడిదచేశాయి. కోతకు సిద్ధంగా వున్న తోట ఇది. ఎండకు ఆకు బాగా ఎండి వున్నందువల్లనేమో, సురసురమంటూ మొత్తం తగులబడిపోయింది. నష్టం లక్ష యాభైవేల పైమాటే. ఈతోట, శ్రీ రామినేని అంకయ్యనాయుడు. మాదాల మహేశ్వరరావు, అర్నాల రామకృష్ణారెడ్డి అనే రైతులకు చెందినదట

22 తేది గూడూరు తాలూకా చిల్లకూరులోకూడా లక్షరూపాయల నష్టం వాటిల్లిన అగ్నిప్రమాదం జరిగింది. నాలుగు ఇళ్ళు, రెండు పశువులకొట్టాలు, రెండు గడ్డివాములు అగ్నికి ఆహుతైనాయి. ఆ రోజు ఉదయం గూడూరు రైల్వే గూడ్సు షెడ్డులో ఒక అగ్గిపెట్టెల వ్యాగన్ అంటుకొంది. అక్కడా లక్షరూపాయలనష్టం

నెల్లూరులో రోజూ అగ్నిప్రమాదాలే! అయితే, అగ్నిమాపకదళం సమర్థతవల్ల, చురుకుదనంవల్ల భయంకరమైన ప్రమాదాలు కావలసిన సంఘటనలుకూడా ఒకటి రెండు గడిసెలతో అదుపులోకి వచ్చేశాయి, నెల్లూరు అగ్నిమాపకదళం సిబ్బంది ఈ వేసవిలో చాలా ప్రశంసార్హమైన సేవ చేస్తున్నారనాలి.

23 తేది ఎందువల్లనో మంచి రోజుగా వున్నట్లుంది. జిల్లాలో ఎక్కడా చెప్పుకోదగిన అగ్నిప్రమాదం జరగలేదు. 24 తేది మళ్ళా మామూలే. ఆత్మకూరు తాలూకా వమిడిపాడు గ్రామంలో 30 ఇళ్ళు మంటలు జారిపడి, బూడిదై పోయాయి.

—కొరవ 12వ పేజీలో

స్థాపితం : 1975 ఫోన్ : 535

సుప్రభాత్

ఇంగ్లీష్ మీడియం నర్సరీ స్కూల్
తూర్పు వీధి — గూడూరు.

జూన్ 2వ తేది నుండి పునః ప్రారంభం

యల్. కె. జి. నుండి 5వ తరగతి వరకు
ఆబ్జెక్టివ్ మెథడ్‌లో సుశిక్షణ
6, 7, క్లాసులకు స్పెషల్ కోచింగ్ యివ్వబడును.
టౌన్ అన్ని వైపులనుండి స్కూల్‌కు వచ్చుటకు స్కూల్ రిక్షాలు కలవు.

టి. సౌజన్య B Sc, హెడ్‌మిస్ట్రెస్ — ఎస్. కస్తూరీదేవి, కరెస్పాండెంట్ & ప్రిన్సిపాల్

బ్రాంచి :- గంగమ్మ దేవాలయం వీధి, గూడూరు.
ఫోన్ : 441 పి. పి.

వి. గ్రేసమ్మ B. A. B Ed.
హెడ్‌మిస్ట్రెస్.

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట తాలూకా శ్రీహరికోట గ్రామమునందు వేంచేసియున్న శ్రీ దేవీ పంచాయతన షణ్ముఖ దేవస్థానములో ఈ దిగువ కనుబరచిన పనులకు రిజిష్టర్డు కాంట్రాక్టర్ల మరియు శిల్పులనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

సదరు టెండరు ఫారములు రూ 10/- లు దేవస్థానం ఆఫీసులో చెల్లించి తీసుకొనవచ్చును. పూర్తిచేసిన టెండర్లు దాఖలా చేయుటకు ఆఖరు తేది 10-6-1980 సాయంత్రం 3 గంటలు; టెండర్లు 11-6-80 తేది సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో ఎండోమెంట్సు డిపార్టుమెంటు అసిస్టెంట్ కమీషనర్ గారిచేగాని, లేక వారిఅధరైజ్డు ఏజెంట్ గారిచే గాని, నెల్లూరు ఎండోమెంట్సు కమీషనర్ గారి ఆఫీసునందు తెరువబడును.

మిగిలిన వివరములు ఆఫీసు పనివేళలయందు తెల్సుకొనవచ్చును

వ, నెం.	పని వివరం	ఎస్టిమేటు రూ.	టెండరు డిపాజిట్ రూ.
1.	శ్రీ గణపతి ఆలయ నిర్మాణం	34,300/-	858/-
2.	శ్రీ కామాక్షి ఆలయ నిర్మాణం	41,000/-	1025/-
3.	శివాలయ నిర్మాణం	33,800/-	845/-
4.	విష్ణ్వాలయ నిర్మాణం	33,300/-	833/-
5.	ధ్వజస్తంభ నిర్మాణం	12,300/-	308/-

ఛైర్మెన్
షార్ టెంపుల్ కమిటీ,
శ్రీహరికోట, 524 124

ఇదే ఆహ్వానం

మంచితనానికి, మానవతకు
మైత్రీమాధుర్యానికిమారుపేరు
శ్రీ టి. వి. రమణారెడ్డి
షష్టిపూర్తి సన్మానసభ
1980 జూన్ 4 తేదీ
సాయంకాలం 6 గంటలకు
నెల్లూరు పురమందిరంలో
జరుగుతుంది.
టి. వి. ఆర్. మిత్రులు, అభిమానులు,
ఆశేషస్వకోటికి ఇదే మా ఆహ్వానం.
అందరికీ ఆహ్వానాలు పంపాలని
మా ప్రయత్నం.
ఏవే తరాల అంతరం వల్ల
కొందరు జారిపోయివుండవచ్చు.
ఇది టి. వి. ఆర్. మిత్రకుటుంబం
జరుపుకుంటున్న పండుగ.
ఈ వేడుకకు అందరూరావాలి;
ఈ సందర్భంలో పాల్గొనాలి.

—టి. వి. రమణారెడ్డి
షష్టిపూర్తి కమిటీ

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టవున్, సుందరగిరివారివీధి, 14వ వార్డు, 49 వ నెంబరుగల ఇల్లు అమ్మబడును.

మిద్దెకట్టుబడి సుమారు 40 అంకణములు, ఖాళీస్థలము సుమారు 35 అంకణములు,

వివరములకు అదేయింట్లో
హెచ్. శకుంతలమ్మగారిని
కలుసుకొనేది

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానము
నెల్లూరు

ఆహ్వానము

6-6-80 శుక్రవారం ఉదయం 'సహస్ర కలశాభిషేకం', రాత్రి 'పుష్పపల్లకి' గ్రామోత్సవం అతి వైభవముగా జరుగును, కావున భక్తులెల్లరు విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరింప ప్రార్థన.

మాదాల గోపాలయ్య
ఛేర్మెన్.

హరికథలు, బుఱ్ఱకథలు

నవరసభరితముగా చెప్పబడును.
బుఱ్ఱకథల వివరము
శ్రీమద్భగవద్గీత
పద్మవ్యూహం (లేక) వీరాభిమన్యు
శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిచరిత్ర
శ్రీ శివధనుర్భంగం (లేక) శ్రీ సీతారామ కళ్యాణం, శ్రీ వెంకటేశ్వర పద్మావతుల కళ్యాణం మొదలైనవి కావ్యములతో చెప్ప బడును. అడ్రెసు:

టి. సి. తారాకుమారి భాగవతారిణి
తారానిష్టర్సు బుఱ్ఱకథ దళం
వాసవీ దేవస్థానం ఎదురుగా మేడపైన
[illegible]పేట, నెల్లూరు-2.

నెల్లూరు చుట్టుపట్ల
విమర్శకుడు

రామానాయుడు జయంతి

మరొకసారి జ్ఞాపకం చేస్తున్నాము. 'జమీన్ రైతు' స్థాపక సంపాదకుడు నెల్లూరు వెంకట్రామానాయుడుగారి జయంతి జూన్ 3 తేది సాయంకాలం 6 గంటలకు; 'జమీన్‌రైతు' భవనంలోనే జరుగుతుంది. ఎం.పి. శ్రీ పి. పెంచలయ్య అధ్యక్షిస్తారు. జర్నలిస్టుగా జీవితం ప్రారంభించి 'కళాప్రపూర్ణ'లైన శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు.

ఇది మా పాఠకులు, అభిమానులు, శ్రేయోభిలాషులందరి సభ. అందరూ సభకు రావాలని పదేపదే కోరుతున్నాము.

మంత్రులు

రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 1 తేది సాయంకాలం కడపలో బయల్దేరి రాత్రికి నెల్లూరు చేరుకుంటారని అధికార వర్తమానం. ఇక్కడెవ్వరితో జాబుంటారు, కార్యక్రమాలేమిటి వగైరా వివరాలు అందులో లేవు.

మైనరిరిగేషన్ మంత్రి శ్రీ డి. శ్రీరాములనాయుడు 30 తేది తిరుపతికి వెళ్తూ, 31 తేది తిరుపతి నుంచి వెళ్తూ, మధ్యాహ్నం ఎండకు నెల్లూరులో కాసేపాగి భోంచేసి వెళతారు అంతే.

సస్పెండ్ చేశారు!

శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డి ఛేర్మెన్‌గా ఎన్నుకోబడిన నరసింహకొండ ధర్మకర్తల సంఘం సస్పెండు చేయబడింది.

ఇది అనూహితమైందేమీ కాదు. ఎం. ఎల్. ఎ. లు కోరితే కానిదేముంది ఈ రోజుల్లో! సహవాస దోషమేమో, నాయుడుగారూ పంతులిచ్చినట్లున్నారు; మొదట స్వతంత్రుడుగా తాను గెలవడానికి, పరిపాలనరాగాన్ని పొందడానికి తన హుందాతనము, విశాలదృష్టి కారణమనే సత్యాన్ని మరచిపోయినట్లున్నారు; మంత్రిగారు ఎం. ఎల్. ఎ. లు గీచినగీతను దాటలేని బలహీనతలో పడిపోయినట్లున్నారు. మంచిదే, దానివల్ల అధికారంలో వున్నంతవరకు వారు ఆయనకు నమ్మకమైన అనుచరులుగా వుంటారు. కాని ఈదితానుచి తాలకూడా పీడతగివని కావని తెలుసుకోవడం మంచిది.

మంచినీటి కరువు—
శాసనసభ్యుల సమావేశం

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు, మంచినీటి కరువు వగైరా సమస్యలను సమీక్షించడానికి 25 తేది జి. ప. కార్యాలయంలో శాసనసభ్యుల సమావేశం జరిగింది. కలెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ అధ్యక్షించిన ఈ సమావేశానికి శాసనసభ్యులు శ్రీ నుస్సుం వెంకటరత్నంనాయుడు, శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, శ్రీ జి. సుందరరామయ్య శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎన్. శ్రీరామమూర్తి మాత్రం హాజరయ్యారు.

జిల్లాలో ఇప్పటికిప్పుడే అక్కడక్కడా మంచినీటికి కటకటేర్పడుతున్నట్లు. మరికొన్నిరోజులిలా ఎండలే కాస్తే, వానలు పడ ప్రారంభిస్తే, మంచినీటికి మంచి కటకటేర్పడుతుందని శాసనసభ్యులన్నారు. జిల్లా మొత్తంమీద మంచినీటి పథకాలగ్గాను ప్రభుత్వం 68 లక్షలా 60 వేలు మంజూరు చేసిందని; అది పూర్తిచేస్తే మరొక 60 లక్షలదాకా ఇవ్వవచ్చునని కలెక్టరు అన్నారు. కాని అవి ఇప్పట్లో పూర్తయ్యే సూచనలు కన్పట్లలేదు. పాలామందకొడిగా జరుగుతున్నట్లున్నాయి.

తాలూకా సమితుల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు వగైరాలను సమితి సభాధ్యక్షులు తమ అధ్యక్షతన ద్వారా సమావేశానికి పంపాయి; వాటిని సమావేశం పరిశీలించింది. ఐతే ఒక్క ఇందుకూరుపేట సమితి మాత్రం, సభాధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారెడ్డికి చెప్పకుండా, ఆయనకు ఏమీ తెలియజేయకుండా, నేరుగా ప్రతిపాదనలు పంపింది. దీనిమీద శాసనసభ్యులు గట్టిగానే నిలదీశారు. ఊరంతటిది ఒకదారైతే ఉలిపికట్టెదొకదారి అన్నట్లుంది ఇందుకూరుపేటసమితిధోరణి.

ఎండలు

బుధవారం (28 తేది) నుంచి సూర్యభగవానుడెందుకనో శాంతించాడు. ఈ మూడురోజులు తప్పితే, ఈవారమంతా ఎండలు మిడిసిపడ్డాయి. 23 తేది మాత్రం 116.6 డిగ్రీలు కాసింది. 22 తేది, 24 నుంచి 27 తేదీదాకా ప్రతిరోజూ 113 డిగ్రీలే. 28 తేది వాతావరణం బాగా చల్లబడింది, ఎండ 98 6 డిగ్రీలు. 29 తేది, 102 డిగ్రీలు.

ఈ చల్లదనం ఇట్లాగే కొనసాగితే బ్రతికి బయటపడ్డట్లే.

ఇస్కపల్లె కాల్పులు-
మరి రెండుచావులు

ఇస్కపల్లె సంఘటనకు సంబంధించి మరొక ఇద్దరు 27 తేది చనిపోయారు. వాళ్ళు కొండూరు చినపోలయ్య, కరిసిందారి పోలయ్య. ఇద్దరూ బెస్తవారు. పోలీసు కాల్పుల్లో తీవ్రంగా గాయపడి, గుంటూరు హాస్పిటల్లో మరణించారు.

వీరితో మొత్తం మృతుల సంఖ్య పన్నెండుకు పెరిగింది. పోలీసుకాల్పుల్లో ఏడుగురు బెస్తవారు; పడ్డుల్లో ఐదుమంది హరిజనులు.

బుచ్చి లయన్స్

బుచ్చిరెడ్డిపాలెం లయన్స్ క్లబ్బువారు 14 తేది నుంచి 20 తేది వరకు ఉచితనేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తారట; తెలియజేస్తున్నారు.

బిట్రగుంట బాంబు—
ముగ్గురికి జీవితఖైదు

బిట్రగుంటలో గతసంవత్సరం మే 21 తేదీన వల్లంరెడ్డి రమణారెడ్డి అనే పాన్ షాపు యజమానిని నాటుబాంబువేసి హత్య చేశారన్న నేరాన్ని అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ ఎ. వీరన్న విచారించి, ముగ్గురుముద్దాలకు యావజ్జీవిత ఖైదు విధించారు; మరి ముగ్గుర్ని నిర్దోషులుగా తీర్పుచెప్పారు.

జీవితఖైదు పడినవారు: సూరపనేని శ్రీహరినాయుడు, రాచంరెడ్డి రామసుబ్బారెడ్డి, గజపం చల్లారెడ్డి ఉరఫ్ రాజారాం రెడ్డి. వీరు ముగ్గురూ కలిసి రమణారెడ్డిని చంపారని ప్రాసిక్యూషను రుజువుచేసింది. బ్రాహ్మణకూడువాని రామసుబ్బారెడ్డి తెచ్చిన నాటుబాంబులతో ఈ హత్య చేశారనికూడా నిరూపించారు.

నిర్దోషులైనవారు: వాళ్ళూరు వెంకయ్యనాయుడు, సూరపనేని మల్లికార్జుననాయుడు కంకు వెంకయ్య.

ఈ కేసులో ప్రాసిక్యూషను తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. సంజీవరావు, ముద్దాయిలపక్షంగా శ్రీ ఎస్. రంగనాథం వాదించారు.

జమాబంది ఫిర్యాదు

గ్రామాధికారులకు జమాబంది పెద్దతలనొప్పిగా పరిణమించినట్లుంది. కొత్తపద్ధతుల జమాబంది ఏకకాలంలో చేయడం కష్టమని వారు ఎంతగానో మొత్తుకున్నారు; అధికారులు వినలేదు. అని అటుంచండి. ఇప్పుడు జమాబంది లెక్కలు నమూనాలేవో మారినాయట. ఆ కొత్త నమూనా ఫారాలు గ్రామాధికారులకివ్వలేదు. పాత పద్ధతిలో తయారుచేసినలెక్కలు పనికిరావని త్రిప్పికొట్టారట. కొత్త ఫారాలు ఇవ్వకుండా పాతవి తీసుకోకుండా ఒకటోతేది లోపల జమాబంది పూర్తిచేయమని ప్రాణంతీస్తే ఎట్లాచేస్తారు?

సెవన్త్‌క్లాస్ ఫస్ట్

ఏడవ తరగతి పరీక్షలో సుజేనాపేట సెయింట్ జోసెఫ్స్ బాలికల పాఠశాల విద్యార్థిని డి. కాంతజిల్లా మొత్తానికి ఫస్టుగా వచ్చింది. ఈ బాలికకు 600 మార్కులకు గాను 456 మార్కులు వచ్చాయట.

ఇది డి. ఇ. ఒ. చెప్పిన సమాచారం. నెల్లూరువిశ్వదాతివాళ్ళు మాత్రం తమ విద్యార్థి ఒకరు జిల్లాఫస్ట్ అంటున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలకులు	980.00
9812, 74	925.00
ఐ. ఆర్. 20	850.00
మసూరి	1150.00

★

Phone 2428

STEREO SOUNDS
16/29 A
Jonnalogaddavari St.
NELLORE- 524001

OFFERS YOU CROWN TV
51 Cms. [20"] 100% Solid State Multi Channel Television
BOOK YOYR CROWN-TV TO-DAY ITSELF


ఉత్తరక్రియలు

నా తండ్రిగారైన
యస్. (కోడూరు) నరసింగ్‌ఖాన్
(విధిగుంటపాళెం)
27-5-80 తేది మంగళవారం స్వర్గస్థులైనారు.
వారి ఉత్తరక్రియలు
జూన్ 5, 6 తేదీలలో కావలిలోని నా వసతిగృహమందు జరుగును.
కావున బంధుమిత్రులకు తెలుపనైనది.

సోమశిలప్రాజెక్టుకాలని
కావలి-2

కుమారుడు
యస్. బి. భారత్‌సింగ్
A. E. I & PD

శ్రద్ధాంజలి



మా తండ్రి
కందిమళ్ళ వెంకటసుబ్బయ్యచౌదరిగారు
26-5-80 తేది ఆదివారం స్వర్గస్థులైనారు.
వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.
ఉత్తరక్రియలు 4-6-80 తేది తిక్కవరప్పాడులో
మా స్వగృహమున జరుగును.

కుమారులు
కందిమళ్ళ రామానాయుడు (సర్పంచ్), వెంకటేశ్వర్లు.
కుమార్తెలు
వెల్లం కామేశ్వరమ్మ
వేళ్ళ విజయమ్మ.
వంకాయలపాటి సరస్వతమ్మ
చంద్ర పద్మావతి.

వడ దెబ్బ చావులు

(మొదటిపేజి కొరవ)

తరుణం చేసింది.

ఎండ మిరిమిట్లేకంగా కాయటంమాత్రమే కాదు జిల్లామొత్తంమ్మీద దాదాపు పదిహేను మందిని పిట్టల్లా పొట్టన పెట్టుకుంది కూడా! సమాచారం యింకా సమగ్రంగా అందలేదు కానీ, అప్పటికి తెలిసినదాన్ని బట్టి నెల్లూరు టౌనులోనే తొమ్మిదిమంది ఇతర ప్రాంతాల్లో హెచ్చుతక్కువ లెక్కన ఎండదెబ్బకు చనిపోయారు.

21 తేది సిహెచ్. శ్రీరెడ్ అనే ఏడాది వయస్సుబిడ్డ పాలీక్లినిక్ లో చనిపోయాడు. అదేరోజున, అదేహాస్పిటల్లో కొడవలూరుకు చెందిన షేక్ మస్తానమ్మ అనే 38 ఏళ్ళ యువతి మరణించింది.

23 తేదీన పీపుల్స్ పాలీక్లినిక్ లోనే షాన్ మున్వర్ అనే పదకొండేళ్ళ బాలిక వడదెబ్బకు ప్రాణాలు వదిలింది. ఈ అమ్మాయిది నెల్లూరు. 26 తేది కోవూరుకు చెందిన 55 ఏళ్ళవృద్ధుడు ఆ ఆస్పత్రి ఎదురుగా రోడ్డుమీద పడి చనిపోయాడట. చూసి మరోదానికి హాస్పిటల్ కు వచ్చినట్లున్నాడు. పాపం, లోపలికి వెళ్ళే ఓపికకూడాలేక రోడ్డుమీదనే హరీఅన్నాడు. వారం పదిరోజులక్రితం మరొక వృద్ధుడు కూడా చనిపోయాడని అన్నారుకానీ వివరాలు తెలియలేదు. ఇంకొక 70 ఏళ్ళ ముసలామె వి. ఆర్. కాలేజి దగ్గర దిక్కులేనిచావు చచ్చిందట.

గతవారంలోనే పాలీక్లినిక్ లో ఒక రెండేళ్ల మగబిడ్డా, మరొక ఐదేళ్ళ మగపిల్లవాడు వడదెబ్బకు ప్రాణాలుకోల్పోయారు. వాళ్ళిద్దరూ టౌనుకు చెందినవారే. 25 తేది మునిరెడ్డి అనే 95 ఏళ్ళ కాళహస్తివాసి పాలీక్లినిక్ లోనే వడదెబ్బకు మరణించాడు. 24 తేది మరొక 20 ఏళ్ళ యువకుడుకూడా ఎండదెబ్బకు అదే హాస్పిటల్లో చనిపోయాడు.

టౌనులో ఒక్క పీపుల్స్ పాలీక్లినిక్ లోనే ఈ ఎండబాధితుల రద్దీ ఎక్కువగా వున్నట్లుంది. పెద్దాస్పత్రిలో విచారిస్తే, అటువంటి చావులేలేవన్నారు. టౌనుకు దూరం కావడం, అక్కడికి చేరుకొనేలోగా మరొకసారి వడదెబ్బతగిలి, సరాసరి వైకుంఠానికి చేరుకొనే ప్రమాదం వుండడం-అందువల్ల పెద్దాస్పత్రికి ఎవరూ వెళ్ళడం లేదేమో! పోతే టౌనులోని యితర ఆస్పత్రులు, నర్సింగ్ హోముల్లోకూడా విచారించాముగానీ, ఎక్కడా ఎండ చావు లున్నట్లులేదు.

ఇక జిల్లాలో-ఎందువల్లనో రాపూరు తాలూకాలో ఎండచావులు ఎక్కువగా వున్నాయి. ఒక్క 24 తేదీనే ముగ్గురు మరణించినట్లు తెలుస్తూంది. పార్లపల్లి పెంచలనాయుడు అనే 70 ఏళ్ళవృద్ధుడు చాలాకాలం పక్షవాతంతో మంచంపట్టి వుండి, ఆరోజున వడదెబ్బకు మరణించాడు. మిగతాయిద్దరు-ఏటూరు లక్ష్మీనరసమ్మ(70) గంగిశెట్టి నారయ్య(75) ఈ యిద్దరిదీకూడా రాపూరే.

కోవూరుతాలూకా కాటుకపాడులో కొమరి అంకమ్మ (70) అనే పేదరాలు 25 తేది మధ్యాహ్నం రామకృష్ణ భజనమందిరంలో పడుకొని, అక్కడ్నుంచే దైవసాన్నిధ్యం చేరుకున్నదట.

కోడూరుకు చెందిన వేలుంబాక పద్మమ్మ (80) 26 తేది వడదెబ్బకు మరణించింది.

అన్నిటికంటే దారుణమైన మరణం నెల్లూరుతాలూకా కంటేపల్లి గ్రామ కరణం చిల్లర సుబ్రహ్మణ్యంది. 28 తేది మధ్యాహ్నం ఆయన తిక్కవరప్పాడు రైతులకు పట్టాదారు పాస్ బుక్కులు పంచిపెట్టి, తిరిగి కంటేపల్లికి వస్తున్నాడట. మండే ఎండ. కంటేపల్లి హద్దుల్లోకి చేరుకునేసరికి దాహంవేసి, కళ్ళుదిరిగిపడిపోయాడట. కూడావస్తున్నతలారి కాసిన్నినీళ్ళు తెచ్చి గొంతులోపోశాడట. ఊళ్ళోకితీసుకెళ్ళేలోగానే పాపం చనిపోయాడట. ఆయన వయస్సు 55.

ఇవీ ఇప్పటికి మా దృష్టికి వచ్చిన వడదెబ్బ చావులు. చూడండి, పరిస్థితి ఎంత దుర్భరంగానేకాదు, ఎంత ప్రమాదకరంగా కూడా వుందో! ★

ఇం. కాం. వర్గాలు

(మొదటిపేజి కొరవ)

విధింపుమీద పెద్ద వివాదం. కలెక్టరుగారి చర్యకు కొందరి సమర్థన, కొందరివిమర్శ. మధ్యలో మంత్రిగారి పర్యటన విషయం జి. కాం. అధ్యక్షుడైయిన నాకేతెలుపలేదు, ఇది క్రమశిక్షణకు విరుద్ధం అంటూ శాసనసభ్యుడు శ్రీకటారి సత్యనారాయణ ప్రకటన, ఇట్లా గందరగోళంగావుంది. పత్రికా ప్రకటనలకు, వాదప్రతివాదాలకు; ఆరోపణ ప్రత్యారోపణలకే పరిమితమై వుండిన చెన్నారెడ్డి-అసమ్మతివాదుల యుద్ధం వీధికెక్కిందా, కొట్లాటలకు దిగిందా అనిపిస్తున్నది. ఈ ఘర్షణ కృష్ణజిల్లాకే పరిమితమా, క్రమంగా రాష్ట్రవ్యాపితమవుతుందాఅనేసందేహంకూడాకలుగుతున్నది.

ఏమైనా కంకిపాడు వ్యవహారం పార్టీ పరువును గంగలో కలుపుతున్నది. అంతకంటే మించి పార్టీ ఐక్యమే, ఆ పార్టీకే చెందిన మంత్రి సభలను నిషేధించవలసి రావడమనేది విపరీతమైన పరిణామం. బహుశా దేశంలో మరెక్కడా ఇటువంటి సాదృశ్యం వుండదేమో!

చెన్నారెడ్డి మంత్రివర్గం పరిస్థితికూడా విదూరంగానే వుంది తనకు వ్యతిరేకంగా వుండేవారిమీద; వారు మంత్రులు కాని, శాసనసభ్యులుకాని; చర్య తీసుకునే అధికారం, అవకాశం ఆయనకు లేకుండాపోయాయి. వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బృందం నిత్యం ముఖ్యమంత్రిమీద ఆరోపణలు చేస్తూ, న్యూనతపరుస్తూ, వీరవిహారం చేస్తుంటే, తన అనుయాయుల చేత ఖండనలు జారీచేయిస్తూ, చూస్తూ చేతులు ముడుచుకొని నిస్సహాయంగా కూర్చోవలసి వస్తున్నదేకాని, చర్యతీసుకోడానికి సాహసించలేక పోతున్నాడు. ఈ బలహీనత చూచుకునే వారు విజృంభిస్తున్నారు. హైకమాండు, తనపట్ల విశ్వాసం లేని మంత్రులు చెన్నారెడ్డికి సమస్యలుకాని అసమ్మతివాదులు కాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

ఏమైనా కంకిపాడు సంఘటన వంటివి పార్టీ, పార్టీ సభ్యుల పరువును విలువనూ తీసేవని గమనించడం బాగుంటుంది. ★

మేము - మీరు

(3వ పేజి కొరవ)

కుర్ర టీచరు; లేకపోతేలేదు. ఈ స్థితిలో పాఠశాలను సరోకోటుకు తరలిస్తే, టీచర్లు వెళ్ళగలరుకానీ, ఈ విద్యార్థులు వస్తారనే నమ్మకంలేదు. అందువల్ల టీచర్లకు అన్యాయం జరగవచ్చు కాబట్టి శ్రీ పాలిటెక్నిక్ కు మరేదైనా భవనం కేటాయించి, యాజమాన్యాల సంస్థకు, దాని ఆధారంతో జీవిస్తున్న ఉపాధ్యాయులకు అన్యాయం చేయవద్దని మనవి.

నెల్లూరు —నుంచి చెంగన్న అప్పర్ ప్రయిమరీ స్కూలు టీచర్లు ★

వేలం ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా 1 నుండి 4 ఐటములలోని వ్యవసాయబస్తాలు మరియు కాంప్లెక్సు ఎరువులు యీ క్రింద దేర్వాలు చేసిన కోర్టువారి ఉత్తరువు ప్రకారం తే 7-6-80 దిన మధ్యాహ్నము 3 గంటలనుండి వేలము వేయబడును. స్టాకువున్నది వున్నస్థితిలో నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేరుహౌసింగు కార్పొరేషన్ వద్ద బహిరంగముగా యీ క్రింది షరతులకులోబడి వేలం వేయబడును.

1) స్టాకు వేలంరోజున ఉదయం 10 గంటలనుండి 12 గంటలవరకు ఆంధ్రప్రదేశ్ వేరుహవుస్ కార్పొరేషన్ ఆఫీసు పనిచేయువేళలలో సరకు గూర్చి తనిఖీ చేసుకొనవచ్చును. మిగతా రోజులలో ఆఫీసు పనిచేయుకాలములో రిసీవరు అనుమతి పొంది స్టాకును పరీక్షించుకొనవచ్చును.

2) వేలంలో పాల్గొను ప్రతి ఒక్కరు రిసీవరు వారివద్ద ఒక్కొక్క ఐటముకు వేలంరోజున ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నము 2 గంటలలోగా రు. 500 (అక్షరములా ఐదువందలు) రూపాయల ధరావత్తు కట్టవలెను వేలంలో నెగ్గనివారికి ధరావత్తువాపసు ఇవ్వబడును. వేలంపాట రిసీవరుగారికి సంతృప్తిగా లేనప్పుడు రిసీవరుగారు వేలంపాటను రద్దుచేయుటకు అధికారముకలదు.

3) వేలంపాట తెగినవెంటనే వేలంపాటలో నెగ్గిన పాటదారుడు వేలంపాట మొత్తములో మూడవవంతు రిసీవరుగారి వద్ద చెల్లించవలెను మిగతా పాటమొత్తం మూడవనాడు సాయంకాలం 5 గంటలలోగా చెల్లించి తనుపాడిన స్టాకును తను స్వాధీనం చేసుకొనవలెను.

4) గడువులోగా వేలంపాట మొత్తం చెల్లించని పాటదారుడు తన ధరావత్తును తను కట్టిన 3వ వంతుపాట మొత్తమును పోగొట్టుకొనుటయేగాక తిరిగి వేలంవేయుట వలన కలుగు నష్టాలకు, ఖర్చులకుకూడా జవాబుదారి కాగలడు.

— షెడ్యూలు —

1. 5వ, రూములోని మొలగొలకుల విత్తనం బస్తాలు 137
2. 8వ, రూములోని మొలగొలకుల విత్తనంబస్తాలు 123
3. గోడవును నెం 1 లోని 14-28-14 M. F. L కాంప్లెక్సు ఎరువుల బస్తాలు 200
4. గోడవును నెం 1 లోని 17-17-17 MFL కాంప్లెక్సు ఎరువుల బస్తాలు 160

ఎ. అంకిరెడ్డి,
రిసీవరు
నెల్లూరుసబ్ కోర్టుఫైలు ఓ.ఎస్ నెం.115/78

ఆంధ్ర దంత వైద్యశాల అడ్రసు మార్పు

మద్రాసు బస్టాండు దగ్గర నుండి రామమూర్తినగర్, డాక్టర్ సుబ్బారావుగారు వున్న 16/1677 యింటికి 5-6-80 నుండి మారుచున్నాము. గమనించ ప్రార్థన.

Dr. K. Mohan Rao, & Dr. K. S Chalapathi Rao,
House No. 16/1577 Phone: 992

Shirdi Sai English Medium Residential School - KOTA,

VAKADU (Tq), NELLORE (Dt.)

Wanted B. Eds. Secondary Grades, Hindi Pandits to teach for L.K.G., U.K.G, 1st, 2nd classes. Free residential facilities are provided to Anglo Indian teacher couples pay will be fixed according to merit. Interviews will be held on 8-6-80 at 10 a.m. in the same School. Appear with Original Certificates-Bio data etecetera.

CORRESPONDENT.

ఆర్. ఓ. సి. నెం. 217/80 తే 28-5-80 ది

అల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయము

టెండరు ప్రకటన

1980 సంవత్సరము జూన్ నెల తే 6 ది శుక్రవారం సాయంత్రం 3 గంటల వరకు అల్లూరు గ్రామ పంచాయితీ కార్యాలయమువద్ద కార్యనిర్వహణాధికారిచే గాని, లేక వారి అనుమతి పొందినవారిచే గాని యీ క్రింది పనులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును టెండరుకు సంబంధించిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
1.	కాటంరెడ్డి వారి వీధిలో స్లాబు కల్వర్టు కట్టించుట.	రూ. 2500/-	రూ. 125.00
2.	సెట్ సత్రంవీధి కావలి రోడ్డు వరకు రోడ్డు రిపేర్లు	6000/-	300.00
3.	వర్వతరెడ్డి రామచంద్రారెడ్డి కాలనీ లో వీధులు గ్రావెల వేయుట	5000/-	250.00
4.	నిజముముహాలవద్ద స్లాబు కల్వర్టు కట్టుట	3000/-	150.00

సయ్యద్ రహీమ్ మొహిద్దీన్,
కార్యనిర్వాహణాధికారి, అల్లూరు గ్రామపంచాయితీ.

లక్ష్మీ బాలానంద కేంద్రం

సంతపేట (Estd: 1968) నెల్లూరు

త్వరపడండి! చేరండి.

గత 12 సంవత్సరములుగా మేము నిర్వహించు సంస్థలు

(Regd. by A. P. Govt)

1) శ్రీలక్ష్మీ ఇంగ్లీషు మీడియం అండ్ కిండర్ గార్టన్ స్కూలు (పునఃప్రారంభం 2-6-80)

2) శ్రీలక్ష్మీ హిందీ మహావిద్యాలయం

ప్రాథమికనుండి ప్రవీణవరకు తరగతులు జరుగుచున్నవి

7వ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరగు బాలబాలికలకు పాఠశాలవేళలకనుగుణంగా ఉదయసాయంవేళలలో ప్రత్యేక శిక్షణ

సెక్రటరి అండ్ కరెస్పాండెంట్

KELVINATOR

REFRIGERATOR

కెల్వినేటర్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి తయారుచేయబడిన

గుల్ మార్గ్ రెఫ్రిజిరేటరు

286 Lts 165 Lts

మా వద్ద లభించును.

—సేల్స్ అండ్ సర్వీసు—

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ : 1212 అండ్ 78

శివారెడ్డి పద్యాలు

జనతాపార్టీ (నెల్లూరు)

దుర్భుద్ధులందరూ, దుమ్మెత్తిపోయుచుంటా
మె త్తిపోదవదంటా ఎన్నదలిమ
యించుమించు జనత యీ రెండు ఒక పేర
కొనపోతె రంగు కలుగునేమ।

వాటునవిని జనత మీటింగుకెళ్ళాను
పేరు లక్ష్మీకాంత పెద్దవక్త,
యింతదంతచేసి ఏదేదొ చెప్పారు
చాటుమాటుచేరి నగమువిన్న।

ఇందిరమ్మ దిగదు యిన్నాళ్ళదల్లాసీలు
పైపైమినిస్టర్లుసిప్పు వర్కినెంటు,
చెప్పగాదు నోరునొప్పి లాభంలేదు
బిల్ల గ్రుడ్డి, లక్ష్మికాంతుల రద్ది

అస్సాం

అగ్నిగోళమైంది అస్సాము రాష్ట్రమ్ము
అక్కడెవరు లేరు అడిగెదిక్కు-
మొక్కు, ఇదొక పెద్దదిక్కు ప్రాబ్లమైంది
యిందియా పత్రిదాని యిందిరమకు।

స్టూడెన్స్ కెందుకంటే
పాడుబడ్డ పాలిటిక్సు? ప్రతివిద్యార్థి
రొటీలమునకు దిగితే
అదిందాపై దాన్ని ఆపేదెట్లా?

ఎంతకాలమైందో ఏనాడుపద్యారో
పిల్లజల్లతోటి, యిల్లువిడిచి
కదలిపొమ్మనంటె కన్నీరుదెకుతుంది
బిడ్డపాపతాపం! చెడ్డపాపం!

గ్రూపుపాలిటిక్సు గొడవలెక్కడబట్నా
తిరుగుబాట్లు, జాటికొరదబడితె
తప్ప దాగునవతడుతండ్రి! యీరాజ్యమ్ము
చక్కబడదు ఏదొ తిక్కలేకుల।

కూనలమ్మ

చిగురుమావికొమ్మ, సిరిగల్ల సీతమ్మ
కుంటనంపుబొమ్మ, కూనలమ్మ
ముద్దుగుమ్మ రామమూర్తి ఎమ్మెల్సీని
పలికె, కామమునకు వయస్సునన్న।

రాజకీయముల్లో రాణ, సాహిత్యంలో
జాణ పేరుబడ్డ బర్నలిస్టు
రామమూర్తికిపు మూపైతి, వేరేమి
భాగ్యమింతకంటె? ధానుమూర్తి।

కృతికన్య స్వీకారము
అతులిత పుణ్యమ్ము శ్రేష్ఠమన్నిట వీ సం
స్కృతికిది పోతరాక్షణము
పతితింబమురామమూర్తి పదుకువేసేలా,


పంచకళ్యాణి

పాపమెపతొ ఆమెనెట్టి కౌగిటచేర్చి
పనుటుకోడు మొగము వాచినోరు,
మనలోమాట ఆడమాని చేతికాక్షక
విడిచిపెడితె రోత, వెరితి పేము! *

అల్విన్ రెఫ్రిజిరేటర్లు

ALLWYN

India's only refrigerator with ROLL BOND Freezer



Available in 7 sizes

ALLWYN

India's largest selling refrigerators

SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ : 1212

భూములు అమ్మకం

ఇంగిలేల సుందరమ్మగారి పేరుతో (బస్సు) రేడాల మజరా కొండూరు పేలార గ్రామములో పట్టా నంబరు 172, సర్వే నంబరు 897 లోని 1 ఎకరా 25 సెంట్లు మెట్ట భూమి సదరు గ్రామములోని 90 సెంట్లు మాగాణి భూమిన్నీ-

కోవూరుతాలూకా సింగపేటగ్రామంలోని పట్టా 138, సర్వే 3809 నంబరుగల 2ఎకరాల 75 సెంట్ల మాగాణి భూమిన్నీ- వెంటనే అమ్మబడును. వలయువారు వెంటనే మమ్ము సంప్రదించండి.

యం. ఎస్. మణి.

9/192, రైల్వే ఫీడర్స్‌రోడ్,

నెల్లూరు-1

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. 77/68 O. S. 107/57

నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ -పిటీషనరు

ఒత్తినవల్లి నరసింహయ్య వగైరాలు

-రెస్పాండెంట్లు

ఈ డిక్రీ బాకీకిగాను రెస్పాండెంట్లు తాలూకు నెల్లూరు రామలింగాపురంలోని 16 వార్డులో డోరు నెం. 384 గం 6 అంకణముల మిద్దె యిల్లు 20 అంకణముల ఖాళీ స్థలమునకు పై కోర్టువద్ద 14-7-80 తేదీన వేలం వేయబడును.

డిక్రీబాకు విలువ రూ 4000-00 లు

అమీనా విలువ రూ 4000-00 లు

-బి. సుందరరామిరెడ్డి,

పిటీషనరు అడ్వొకేటు.

ఈవారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

ఎండలు, వేసవికార్పులను ఎవరూ ఏమీ చేయలేకపోవచ్చు. అయితే అగ్నిప్రమాదాల మాత్రం మన స్వయంకృతాపరాధమే. ఆర్పని బీడీ, సిగరెట్ ముక్కలు, అజాగ్రత్తగా వదిలేసిన ఆర్పని పొయ్యిలు, కొంపలు కాలుస్తున్నాయి; బూడిదౌతున్నాయి. జనం జాగ్రత్త పడితే అగ్నిప్రమాదాలు జరిగే అవకాశమే వుండదు.

ఈ ఎండకాలం మనకిలా దుర్భరంగా వుంటే, కూల్ డ్రింక్స్ వ్యాపారులకు మాత్రం పండగకాలంగావుంది. నెలకోటాలు నుంచి ఆ వ్యాపారం జరిగినంత జోరుగా, హుషారుగా మరేదీ జరగడంలేదు. సోడా ఒక్కటేకాదు, అన్నిపానీయాలూ 'హాట్ కేక్స్' మాదిరి అమ్ముడు పోతున్నాయి.

ఎన్ని పానీయాలున్నా, ఈ సమయంలో కోకాకోలా లేని లోటు మాత్రం అనుభవం కన్పిస్తూనేవుంది. థమ్స్‌అప్, క్యాంపాకోలా, డోవాకోలా.... ఇట్లా రకరకాల కోలాలు బజారులోకి వచ్చాయి కాని, కోకాకోలాతో పోలిస్తే ఇవన్నీ దిగదుడుపుగా కన్పిస్తున్నాయి. శీమధ్య సెవన్‌లింక్స్, లిమ్కా వంటి పానీయాలు 'కోలా' లను మరపించి మురిపిస్తున్నాయి.

ఈ డ్రింక్స్ అమ్మకం పెంచుకోడానికి కొందరు కూల్‌డ్రింక్స్ షాపులవారు సోడాలు లేకుండాచేస్తున్నారు. అడిగితే నీటికొరత అని జవాబు; ఎక్కడైనా నమ్మవచ్చుగాని, నెల్లూరులో నీళ్ళుదొరకవంటే నమ్మేదెట్లా? ఇటువంటివాళ్ళమీద చర్య తీసుకొనే అవకాశంవుంటే బాగుంటుంది, ఇదీ ఎండల భారతం.

తొమ్మిది రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు

ఈ సంచిక మీ చేతికి అందేసరికి తొమ్మిదిరాష్ట్రాలలో శాసనసభ ఎన్నికలు యించుమించు పూర్తయివుంటాయి. మొన్న 28 తేది ఆరురాష్ట్రాలలోని కొన్ని స్థానాలకు ఎన్నికలు జరిగాయి; రేపు 31 తేది ఆ ఆరురాష్ట్రాలలో మిగతా స్థానాలకు మరి మూడురాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతాయి.

31తేది ఎన్నికలు జరుగనున్నరాష్ట్రాల స్థానాలు, పోటీచేస్తున్న అభ్యర్థులు, పార్టీల వారివి-

పంజాబ్:

మొత్తం స్థానాలు:	117
కాంగ్రెస్ ఐ:	117
కాంగ్రెస్ యు:	22
భా. జ. పా:	41
జనతా:	8
జనతా (రాజ్):	4
జనతా (చరణ్):	50
సి. పి. ఐ:	10
సి. పి. ఎం:	13
అకాలి:	73
ఇతరులు:	376

ఉత్తరప్రదేశ్:

మొత్తం:	425
కాంగ్రెస్ ఐ:	425
కాంగ్రెస్ యు:	341
భా. జ. పా:	400
జనతా:	242
రాజ్:	304
చరణ్:	403
సి. పి. ఐ:	155
సి. పి. ఎం:	18
ఇతరులు.	2327

బీహార్:

మొత్తం:	324
కాంగ్రెస్ ఐ:	307
కాంగ్రెస్ యు:	183
భా. జ:	242
జనతా:	242
రాజ్:	152
చరణ్:	255
సి పి. ఐ:	133
సి పి. ఎం.	27
ఇతరులు:	1445

ఒరిస్సా:

మొత్తం:	147
కాంగ్రెస్ ఐ:	147
కాంగ్రెస్ యు:	87
భా. జ:	20
జనతా:	2
రాజ్:	2
చరణ్:	111
సి. పి. ఐ:	27
సి. పి. ఎం:	14
ఇతరులు:	480

28 తేది రాజస్థాన్‌లో 105, యు.పి లో 227, మధ్యప్రదేశ్‌లో 183 గుజరాత్‌లో 95, మహారాష్ట్రలో 130, తమిళనాడులో 114 స్థానాలకు ఎన్నికలు పూర్తయ్యాయి. 31 తేది ఈ రాష్ట్రాల్లో కొరవ స్థానాలకు; పంజాబ్, బీహార్, ఒరిస్సా రాష్ట్రాల్లో పూర్తిగాను పోలింగ్ జరగబోతుంది.

తినబోతూ రుచి అడగడమెందుకు? *

మానభంగం

(2వ పేజీ తరువాయి)

మతాలను అవలంబించేవారు ఎక్కువగా, బలాలమెక్కువగా వుండవచ్చును. అంతమాత్రాన అవి ఆ మతాలపేరిట పక్కిలే దేశాలనే భ్రమను వ్యాపింపచేయరాదు. అట్లాచేయడం వక్రమార్గం. అన్ని మతాలలో మార్పులు వస్తున్నవి వాటిని గమనించాం. మతంలోని దైవీసంపదను, సైన్సులోని సౌకర్యాన్నీ- మనస్వాతంత్ర్యాన్నీ- హేతువాదదృష్టినీ- విజ్ఞానాన్నీ, టెక్నాలజీవల్ల వచ్చే సౌలభ్యాన్నీ- అవకాశాన్నీ- అందరికి సౌఖ్యాన్ని అందజేయగల శక్తినీమేళవించి మానవులందరూ ముందుకు సాగిపోవలెను. మతాల పేరిట దేశాలను విడదీయరాదు. దానివల్ల విడదీసేవారికే ఎక్కువ నష్టంవస్తుంది.

కమ్యూనిజం ఒకరకమైన సెక్యులర్ మతోన్మాదంగా కొన్నాళ్ళు ప్రభవించింది. కాలపురుషుడు దాని స్వరూపాన్ని మార్చినాడు. అన్ని మతోన్మాదాలకూ అదే పరిణామం రాబోతుంది.

చెకోస్లావేకియా కమ్యూనిస్టు రాజ్యమైనా, దానిమీద వాలుగైదు కమ్యూనిస్టు రాజ్యాలు మాస్కో ఆధ్వర్యాన దండయాత్ర చేసినప్పుడు, ఏవిధంగా ప్రపంచమంతటా నిరసనవచ్చిందో, అప్రకారంగా అఫ్‌గానీ రాజ్యంపై రష్యా రాజ్య- దురాక్రమణను లోకమంతటా ఖండించవలెను. అదే అభ్యుదయానికి, నభ్యతకు గుర్తు.

రష్యా మనకు మిత్రరాజ్యం. ముమ్ముందుకూడా మనమైత్రి అసీమతో కాయం. ఆఫ్ఘానీ రాజ్యాలన్నీ మనతోనూ, రష్యాతోనూ స్నేహంగావుంటున్నవి. ఈ మూడురాజ్యాలమధ్య అవగ్రహణకి తావే లేదు.

ఎర్రటివారు ఆఫ్ఘానీరాజ్యాన్ని వశపరచుకుని, చేతగాక, నానాగందరగోళంలో పడిపోతే, అధికారాన్ని చలాయించిన ఒక దుర్మార్గుణి హతమార్చడంకోసం, ఇంకొకర్ని తెచ్చిపెట్టి, అఫ్‌గనిస్తాన్‌పై రష్యా నాయకులు దురాక్రమణచేశారు. అఫ్‌గానీ ఎర్రటివారి తప్పులపై అఫ్‌గానీ ప్రజకు, కమ్యూనిస్టుద్యమానికి, రాజ్యాలమధ్య వుండవలసిన నడవడికీ, మానవతావాదానికి దండనలా?

అలెగ్జాండర్ దూబ్‌చెక్ Communism with a human face కారుణ్యంతో కూడిన కమ్యూనిజం తెస్తానంటే, దేశంమీదపడి, స్వాతంత్ర్య యోధులపై టాంకులునడిపి, హుసాక్ వంటి పప్పెట్ల రాజ్యాన్ని స్థాపించి, రష్యా సాధించిందేమిటి? కమ్యూనిస్టుద్యమానికి మరొకసారి పెద్దదెబ్బ తగిలింది.

ప్రపంచంలోని కమ్యూనిస్టురాజ్యాలకు ఉద్యమానికి దిక్సూచిగా వుండిన Comintern (అంతర్జాతీయకమ్యూనిస్టు మహాసంస్థ) వద్దు పొమ్మన్నాడు స్టాలిన్. దీటో ఆపలేని టిటోతో కలహించాడాయన. మహామేధావి లియాన్ ట్రాట్‌స్కీని దేశంనుండి తరిమివేసి, మెక్సికోలో దుర్మరణానికి గురిచేసినాడాయన. ఎవరో కొందరు ధైర్యశాలురుతప్ప మిగిలినవారంతా స్టాలిన్‌కీ జైజైలు పలికినారు.

Comintern తర్వాత Cominform (ఎర్రటిరాజ్యాల సంస్థ) కొన్నాళ్లు నడిచింది. దానినీ రద్దుచేశారు. కిమ్మనలేదు. ఇప్పుడు Comecon (ఎర్రటి రాజ్యాల వ్యాపారసంస్థ. పశ్చిమ యూరప్‌లోని EEC (యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ వంటిది) వచ్చింది. అది మాత్రం ఇంకా నడుస్తున్నది. *

పంచాంగం

రోహిణీకార్తె

జూన్ 7 తేది పగలు వరకు రోహిణీ కార్తె యుండును.

మే తిథి

31 శని విదియ రా. 2-58 గం. వ.

జూన్ తిథులు

1 ఆది తదియ రా. 2-24 గం. వ.
2 సోమ చవితి రా. 1-15 గం. వ.
3 మంగళ పంచమి రా. 11.47 గం.వ.
4 బుధ షష్ఠి రా. 9-58 గం. వ.
5 గురు సప్తమి రా. 7-45 గం. వ.
6 శుక్ర అష్టమి సా. 5-35 గం. వ.

షరా : జూన్ 7 తేది రాత్రి మృగశిరకార్తె ప్రవేశం. మకరలగ్నరాశి. పూర్ణ జలరాశి.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ఆత్మకూరు డిస్ట్రిక్టు మునసబువారి కోర్టులో

E. P. 18/79 O. S. 89/66

శ్రీ పుష్పగిరి మఠ, కడప -డి. హెచ్. ఆర్.

Vs.

తుమ్మల రామయ్య -జె. డి. ఆర్.

పై నెంబరు ఇ. పి. మొత్తమును రాబట్టుట కొరకు పై షెడ్యూలు దాఖలా భూములను పై కోర్టులో తే 16-6-80 దిన పగలు 11 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. పాట పాడదలచుకున్న వారు పాడుకొనవచ్చును.

— షెడ్యూలు —

వ.నెం	పట్టానెం	సర్వే.నెం	పూర్తి విస్తీర్ణము	అనుభవము పరిమితిన క్షేత్ర భాగము	తరగతి మెట్ట	అమీనా క్రయం
1.	14	385/1	యు 5-69	,,	,,	రు 350
2.	21	1421	యు.6-42	,,	,,	రు 400
3.	121	386	యు 1-79	,,	,,	రు 175
4.	147	387	యు.4-60	,,	,,	రు 300
5.	203	670/27	యు.4-89	,,	,,	రు 325
6.	265	384	యు.1-38	,,	,,	రు 150
7.	307	280/1	యు.4-02	,,	,,	రు 300
8.	135	164	యు.0-06	,,	,,	రు 80
9.	213	670/22	యు.0-08	,,	,,	రు 80

యన్. మహదేవరెడ్డి

అడ్వొకేట్

ఎం. జి. ఆర్. ఎన్నికల ప్రచార చిత్రం ఏమైనట్లు?

దేశ రాజకీయాలలో తమిళనాడుకి ఒక ప్రత్యేక స్థానముంది. తమిళ ప్రజలలో వున్నంత రాజకీయ చైతన్యం మరి యే యితర దక్షిణాదిరాష్ట్రీ ప్రజలలోనూలేదు. తమిళుడు సినిమాను ఎంత వేలంవెర్రిగా చూస్తాడో, రాజకీయ నాయకులనుకూడా అంతగాఢంగా,ఒక్కొక్కపారిమాణంగానూ ఆరాధిస్తాడు. ఈ కారణంచేతనే తమిళ రాజకీయరంగంమీద తమిళ సినిమానటుల, రచయితల ప్రభావం విపరీతంగా వుంది. సినిమా రచయితగా ప్రసిద్ధుడైన డి. ఎం. కె. నాయకుడు కరుణానిధి, తమిళుల ఆరాధ్య సినిమా హీరో ఎం. జి. రామచంద్రన్ ముఖ్యమంత్రులు కావడానికి తమిళ ప్రజలకు సినిమాలద్వారా అతి చేరువకావడంకూడా ఒక ప్రధాన కారణం.

మళ్ళీ ఎన్నికలొచ్చాయి. ఎం. జి. రామచంద్రన్ ప్రభుత్వాన్ని రద్దుచేసిన ఇందిరాగాంధీతో 'చేయి' కలిపి కరుణానిధి, తమిళనాడులోని షుమారు పన్నెండు చిన్నచిన్నపార్టీలను కలుపుకొని ఎం. జి. ఆర్. రంగంలోకి దిగాడు.

ఈ పోరాటంలో ఎం. జి. ఆర్. 'సినిమా' ని ఒక ప్రధాన ఆయుధంగా ప్రయోగించనున్నాడని వార్తలొచ్చాయి. 'ఇదుదాన్ ఎన్ బదిల్' (ఇదే నా సమాధానం) అనే చిత్రాన్ని కరవేగంతో ఎం. జి. ఆర్. తన సొంత స్టుడియో (అదయార్ బ్రిడ్జిదగ్గర వున్న పత్యా స్టుడియో) నిర్మిస్తున్నారనీ, సినిమాలోని రాజకీయ విషయాలు రహస్యంగా వుంచడానికని ఆయన లలిమానులనుకూడా స్టుడియో లోపలికి ప్రవేశించనీయడంలేదనీ తమిళ పత్రికలు రాశాయి. ఈ రాజకీయ చిత్రాన్ని మే 20 నాటికి విడుదలచేస్తారని వార్తలొచ్చాయి కానీ అట్టా జరగలేదు ఇది రాస్తున్నవరకీ ఎన్నికలు సరిగ్గా పదిరోజులున్నాయి. (తమిళనాడులో మే 31 న పోలింగ్). ఎం. జి. ఆర్. కష్టపడి, వ్యయప్రయాసలకోర్చి, నాల్గయిదిట్లలో, నడుగురు దర్శకులతో నిర్మిస్తున్న ఈ చిత్రం కనీసం మే చివరివారంలోనన్నా విడుదలకాకపోతే దాని ప్రయోజనం నెరవేరదు. చూడగా ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాష్ట్రీమంతటా పర్యటించడంలోనే తన కాలాన్ని అధికభాగం వ్యయిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మించిన 'ఇదుదాన్ ఎన్ బదిల్' యెందుకు ప్రశ్నార్థకమైపోతున్నాయో ఎవరి ఊహకీ అందడంలేదు. ఈ చిత్రం ఏ కారణంచేత నైనా విడుదలకాకపోతే ఎం. జి. ఆర్. అభిమానులు, ఎ. ఐ. ఎ. డి. ఎం. కె. కార్యకర్తలూ ఇలా నిరుత్సాహపరిపోతారని ప్రత్యేకవిలేఖరి ఆశిస్తున్నాడట!

మా మద్రాసు సినీవిలేఖరి 'పాదుషా'

విజయబాపినీడు

'బొమ్మరిల్లు' పబ్లికేషన్స్‌వారు ప్రచురించినపిల్లలపాకెట్‌నవల 'మాయాసిద్ధుడు' లోని కొడ్యుగుర్రంలాంటివాడు విజయబాపినీడు. అందులోని గుర్రం రచయిత ఊహాజనితం. దానిశక్తి అపూర్వం. అది గాలిలో ఎగరగలదు. శబ్దవేగంతో అది పరిగెత్తగలదు. ఇప్పుడు విజయబాపినీడు విజయవంతమైన చిత్రాలు సీతామాలక్ష్మి, గోరింటాకు నిర్మించిన నిర్మాత మురారితో కలిసి ఒక సినిమా తీయబోతున్నాడు. ఈ జంటవలన ఒక మంచిచిత్రం రావడం ఖాయమైనా, వ్యక్తిత్వమున్న యిద్దరు నిర్మాతలూ కలసి అందునా స్వతంత్రభావాలున్న యువకులు యిద్దరుకలసి చిత్రనిర్మాణానికుపక్రమిస్తే, అది సవ్యంగా సాగుతుందా అని అనుమానిస్తున్నారు కొందరు. సంయమనం వున్నవారే యిద్దరూనూ. ఎందుకు సాగదు? 'జ్యోతిచిత్ర' పేరుతో మురారి, బాపినీడు కలిసి నిర్మించనున్న చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు. అరుణ అనే హైదరాబాదు అమ్మాయి కథానాయిక. మిగిలిన వివరాలు యింకా తెలియవలసి వుంది.

చేసిన బాసలు

క్రైమ్ చిత్రాలకు పేరుమోసిన కె. (కె. పర్ క్రైమ్) ఎన్. ఆర్. దాస్ గారు కుటుంబ నేపథ్యచిత్రాలుకూడా బాగా తీయగలడని 'మామా అల్లుళ్ళ సవాల్' నిరూపించింది. అతని దర్శకత్వంలోనే శ్రీకాంత్ ఫిల్మ్స్‌వారు నిర్మించిన చిత్రం 'చేసిన బాసలు' (మరచిపోరాదో యీ అని పాట) అంతగొప్పదికాకపోయింది. సుందర్‌లాల్ సహగా పనిచేస్తున్న ఈ వర్ణచిత్రంలో శోభన్‌బాబు, మురళీమోహన్, సత్యనారాయణ, బాబుప్రద, బుడుమాలిని వగైరా నటించారు. 'కన్యేవాడే' అనే విజయవంతమైన హిందీ చిత్రానికి యిది తెలుగురూపమేమో అనిపిస్తూంది పేరు చూస్తే. ఆ హిందీ చిత్రపు తెలుగు హక్కులూ సుందర్‌లాల్‌గారిదగ్గర వున్నాయని తెలిశాక ఈ అభిప్రాయం మరింత బలపడుతూంది. 'కన్యే వాడే' బాలమంచి కథాచిత్రం! క్రమంగామెఱుగువున్నప్పటికి ఇంతకుముందు (ఈ తెలుగు సినిమాకి 'రాకా' అను పేరుపెట్టారు.) 'చేసిన

—కొరవ 10వ పేజీలో



నెల్లూరీయుల 'మేనేత్తకూతురు'లో ఈశ్వరరావు, సీతాకోకచిలుకలవంటి నెరజాణలమధ్య హాస్యనటుడు కె. వి. ఆర్. ప్రసాద్ కోటీశ్వరరావు.

ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి

మా మద్రాసు సినిమా విలేఖరిగా శ్రీ పాదుషాను విధుమించాము. పాఠకులు ఇకనుంచి తమ ప్రశ్నలను ఆయన పేరుమీద పంపాలి.

పాదుషా
17, LAXMI COLONY
T. NAGAR
MADRAS-600 017

కె. శేషయ్య ముసునూరు

ప్రశ్న: హీరో కృష్ణతో అమెరికాలో నిర్మించిన 'హరేకృష్ణ - హరోరాధ' చిత్రం నిర్మాణం పూర్తయికూడా ఎందుకు విడుదలకు నోచుకోలేదు?

జవాబు: శ్రీధర్ ఈ చిత్రాన్ని తమిళ తెలుగు భాషల్లో తీశారు. తమిళ చిత్రం విడుదలైంది కానీ విజయవంతం కాలేదు. తెలుగు ప్రతి విడుదలలో జరుగుతున్న జాప్యానికి బహుశా యిదికూడా ఒక కారణం కావచ్చు.


ఆదినారాయణ ముసునూరు

ప్రశ్న: 'మామా అల్లుళ్ళ సవాల్' సత్యనారాయణ సొంత చిత్రమా?

జవాబు: ఫలానావారు సమర్పించు అని వున్నంత మాత్రాన అది ఆ సమర్పించినవారి సొంతచిత్రం కావక్కరలేదు. కానీ

—కొరవ 10వ పేజీలో

భవన నిర్మాతలు ఎన్నుకునేది



చార్మినార్

ఆస్‌బెస్టాస్ సిమెంట్ డోరియా రేకులు

- మన్నికైనవి
- వాతావరణంపలన చెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- అదా అయినవి

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, నిగుమతి చేయబడుతున్న భారతదేశపు ఆస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

దేవిరెడ్డి నమ్మలవార్ రెడ్డి కోయంబత్తూరు వైశ్యపేట, నెల్లూరు జిల్లా (ఫోన్: 61)
ఎ. వెంకటేశ్వరులు అండ్ సన్స్ బ్రాడీపేట, నెల్లూరు - 524 001 (ఫోన్: 2)
రావు అండ్ కుమార్ [illegible] (ఫోన్: 191)
నవోదయ ట్రేడర్స్ [illegible] (ఫోన్: 821)
ఎమ్. రామకృష్ణ రెడ్డి [illegible] (ఫోన్: 329 PP)
తుంగుటూరు గురవయ్య చుండ్ రంపెని [illegible] (ఫోన్: 178)
లక్ష్మి బిరడ రంపెని [illegible] (ఫోన్: 189)
పక్కివెల్ల వీరయ్య [illegible] (ఫోన్: 2339)
రహీమ్ టింబర్ డిపో [illegible] (ఫోన్: 15)

8014

విజ్ఞప్తి

శ్రీ షిర్డీ సాయి మిషన్ రెసిడెన్షియల్ ఇంగ్లీషు మీడియం స్కూలు, కోటి.

రెండవ సంవత్సరం 5-6-80 తేదీన తెరువబడును.

శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి పర్యవేక్షణలో స్కూలు నడుపబడును. అనుభవజ్ఞులైన బోధకులతోను - ఆధునిక వసతులతోను పాఠశాల నిర్వహించబడును. ఉన్నతమైన భవిష్యత్తు కోరు తల్లిదండ్రులు వారి వారి పిల్లలను ఫై పాఠశాలలో చేర్పించవచ్చును. ప్రవేశములు పరిమితము.

— కరెస్పాండెంట్

Zarina Fancies

జరీనా ఫ్యాన్సీస్

18, జంగం వెంగళరావు బిల్డింగ్స్ - బ్రాంకురోడ్డు - నెల్లూరు
PHONE : 1896 P. P.

తమకు కావలసిన సూట్‌కేసులు, ప్రెజెంటేషన్ ఆర్టికల్స్, అన్ని కాస్మాటిక్స్, బ్యాంగిల్స్ వ్యానిటీ బ్యాగ్స్, ప్లాస్టిక్ పైరు బ్యాగులు, టేబిల్ క్లాత్ తదితర ప్లాస్టిక్ వస్తువులు అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు మాసర్ద సరసమైన ధరలకు అధించును.

అన్నపూర్ణా గోల్డ్ కవరింగ్ ఆభరణములు అన్నివరుసులవారికి అధించును.

ఒకసారి మా షాపుకు విచ్చేసి కావలసిన అన్నిరకములు ఎన్నిక చేసుకొనవచ్చును.

నిరంతరం మీ సేవను కాంక్షించుచున్నాము.

ఉబ్బస రోగులకు చేపమందు

మృగశిర కార్తె ప్రవేశ దినం 7-6-80 తేది
7 గం॥ నుండి 8-6-80 తేది సాయంత్రం వరకు

— క్రింది స్థలములో చేపమందు ఇవ్వబడును —

నెల్లూరు:— ఎవరెస్టు లాడ్జి, సుబేదారుపేటరోడ్డు.
గూడూరు:— మోదర్ల లాడ్జి, రైల్వేస్టేషన్ ఎదుట.
కందుకూరు:— జనతా లాడ్జి, మెయిన్‌రోడ్డు.
ఆత్మకూరు:— అన్నపూర్ణ హోటల్, మెయిన్‌రోడ్డు.

డాక్టర్ డి. యస్. రాయులు, వైద్యవిద్వాన్

(16313-18635 ఏ. ఏ. ఐ. హైదరాబాద్)

సోమశిల ప్రాజెక్టు - నెల్లూరు జిల్లా

ఆర్. ఓ. సి. నెం 62-80 తే 27-6-80 ది

బోగోలు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా కావలి తాలూకా బోగోలు గ్రామపంచాయితీకి 1980-81 సంవత్సరమునకు ఈ క్రింది పెద్యూదు దాఖలా ఆయిటములు సప్లయిచేయుటకు తే 9-6-1980 ది సాయంత్రం 4 గంటలకు గ్రామ పంచాయితీలో కార్యనిర్వాహణాధికారిచే గాని లేక వారి అనుమతిపొందినవారిచే గాని సీలుపేసిన టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షములో సీలు టెండర్లుతెరువబడును. ధరావత్తు చెల్లించి టెండరుతో జతపరచవలెను ఇతర విషయములు కార్యాలయము పనిచేయు సమయములో తెలుసుకొనవలెను.

వ. నెం.	సప్లయి చేయవలసిన ఆయిటము యొక్క వివరము	ధరావత్తు
1.	1980-81 సంవత్సరమునకు 40 వాట్సు స్ట్రూక్ టైపు బల్బులు (250 వి) మరియు 4 అడుగుల 40 వాట్సు ట్యూబులైట్లు ధపాలవారిగా సప్లయిచేయుటకు.	100-00
2.	1980-81 సంవత్సరమునకు పంచాయితీ చెత్తబండికి రెండు ఎద్దులు సప్లయి చేయుట.	25-00

గమనిక:- జి. ఇ. సి. ఫిలిప్స్, మైసూర్, క్రాంప్టన్ మరియు హెవ్ ఇం. టి. కంపెనీల ఆథరైజుడు డీలర్లు మాత్రమే ప్రతి ఆయిటమునకు రేటు వివరించవలెను.

ఎన్. వెంకటరామిరెడ్డి,
కార్యనిర్వాహణాధికారి, బోగోలు గ్రామ పంచాయితీ

అశ్రుతర్పణం



వేణుంబాక పద్మాక్షమ్మ

28-5-80 తేది స్వర్గస్థురాలైనది.

ఆమె పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు 13-6-80 తేది ఉలా ప్రతిష్ఠ
14-6-80 తేది ఎత్తురేవు

కొత్తకోడూరులో మా స్వగృహమున జరుగును.

వేణుంబాక వెంకటసుబ్బారెడ్డి — వేణుంబాక కోదండరామిరెడ్డి
భర్త — కుమారుడు
మరియు కుమార్తెలు అల్లుళ్ళు, మనుమళ్ళు మనుమరాండ్రు

గ్రంథసమీక్ష

(4వ పేజీ కొరవ)

సిడిదాకు; అది నా గుండెలో నాటిన బాణం- అనే ఒక అద్భుత మహాకవి జానపద గేయ రచనను జ్ఞప్తికెలియిస్తూ సుందరమైన శైలీవిన్యాసముతో బాల సుగంధ బంధురమై లత పాఠకుల నలరిస్తుంది.

మరుగు, దొంక- ఉపదేశ వ్యంజకమైన మధుర రచనలు. రెడ్డిగారిది యౌవన ప్రౌఢ తి ప్రజాసముదాయంతో పెనవేసి కొన్న జీవితంగనుక వారి సాహిత్యంలో సమాజస్పృహ స్పృశించక నక్కరలేదు. ప్రవాహాన్ని బోగొట్టుతుంటే నది మరుగౌతుంది. బిర్రదలు కావురాలు చేస్తాయి. జనసమాజమూ అంతే. ఉత్తేజంతో వదుస్తూ ముందుకు పోతుంది, నది అవుతుంది. వెనుకచూపులుచూస్తూ, తాత గొప్పలు చెమరుపేస్తూ, పాతకాలపు టాచారాలను, గుడ్డినమ్మకాలను విడువకపోతే, వంకపూర్ణ దుర్గంధభూయిష్ఠమైన మరుగౌతుంది'' అంటారు.

పంచాయతి సమితివారు క్రొత్తరోడ్డు వేస్తే అందరూ నడిచే వెనుకటి దొంక పాడుబడి ''రేగిన తలజుట్టువలె'' గజిబిజిగా వుండింది. ఒంటరితనంలో ఏర పిడి పలె పిట్టూర్పులువిడిచింది. దొంకకు కావలసింది కదలిక. చలనంలేని సంఘం కూడా అంతే'' అని వారు 'దొంక' లో మనకు సందేశమిస్తారు.

శ్లేష, ధ్వని, వ్యంగ్యమంటూ భాషకు ఏమో మోయలేని సొమ్ములు పెట్టారని, కఠిన సూత్రాలలో భాష బద్ధమై పడి వుండిందని, ఈ నాడు వండితభాషయే ప్రజాభాషగా మారిందని, ఈ శతాబ్ది పు సాహిత్య నందనవనంలో క్రొత్తక్రొత్త రంగులతో పూలపూచి క్రొత్తక్రొత్త సువాసనలు వ్యాపించాయని, క్రొత్తక్రొత్త రుచులు, తీపులు ప్రజాళికి చవిచూపిస్తున్నా రని- ''రా, మార్పుకు స్వాగతం పలుకు; దానిరాకకు హారతివ్వు; అందరూ తోడు కొనే బాసీళ్ళతోనే దాన్ని అభిషేకించు'' అంటూ ''మార్పు'' లో శ్రీ గోపాలరెడ్డి కవులను, పాఠకులను హెచ్చరిస్తున్నారు.

నన్నపార్యుడు సంస్కృతములోలేని యతిప్రాసలను తెలుగుపద్యాలలో ప్రవేశ పెట్టాడని, నేటివరకు మార్గకవిత్వాదులకు అవేశరణ్యములాయెనని సాహిత్యంలో ప్రాసేలేకుండిన భాషాస్వరూపమే మారి వుండేదని; భాషమోయలేని నగలను పూర్వులు తొడిగారని; వచ్చీరాదంకన్న శ్రమమధికమైంది; ప్రాసైతెక్కువ పాదవ ఎక్కువ'' అని రెడ్డిగారు ''నన్నయ భట్టు''లో అభిప్రాయపడినారు. యతిప్రాస కవితాసరస్వతికి ప్రాణసంకటముయి అనేవాదనతో వద్యరచయితలు వికీభవించుట కష్టమే. ప్రకృతి, ప్రేమ పాప, హృదయవనం, మాతృపూజ, వాడవువ్వ తులసీదాసు, ప్రజవిహారి-సమీక్షల్లోముల్లే డా. గోపాలరెడ్డిగారు తమ పదవతరము రాతను వూహిస్తూ ''నీలకాని దోవ తిలో పసుపులు కాచేవాడేమో ఈరి తారలో పాల్గొని దున్నపోతులు బరి ఇచ్చే వాడేమో'' నంటారు. ఏ చిన్న ప్రజాపాయకుడైనా ఇంత విగర్వంగా తనపూర్వుల గురించి ఇలాచెప్పుకొన గలడా? విస్పందేహంగా సందేహమే

''నాజన్మదినము'' లో గోపాలరెడ్డిగారి ఆకాంక్షయిది. ''పంచేంద్రియాలకు అతీతులై విస్వార్థంగా బ్రతికేవారు, ప్రేమ సత్యమంత్రంతో వరిచేవారు ప్రపంచ పంథాతులు. ఆ మహానుభావుల ఆదర్శజీవితాలే నన్ను వరపాలెనని కోరుకొంటున్నాను''

గోపాలరెడ్డిగారు కవితా వ్యసనంలో పడ్డారు. వారి చేతిని అవిరామమున ఆలోచనామృతమైన కావ్యఖండములు సృష్టిస్తుందని ఆశింపవచ్చు.

—ముదివర్తి కొండమాచార్యులు

★

సభలు-సమావేశాలు

(5వ పేజీ కొరవ)

రించారు. ఇప్పుడు మరికొన్ని వదాలను 'పదాంజలి' గా వెలువరించారు.

ఈ 'పదాంజలి'ని 24 తేది టౌన్‌హాల్ రీడింగురూములో, తిక్కన సాహిత్య సదస్సు అధ్వర్యాన జరిగినసభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు. సభను శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షించారు.

'రవిక' అసలుపేరు గుర్రంధానుమూర్తి -కవి పండితవంశం తండ్రి శ్రీ గుర్రం సుబ్రహ్మణ్యం, పెదతండ్రి స్వర్గీయ గుర్రం సుబ్బారావయ్య గారలు సంస్కృతాంధ్రాంధ్ర భాషల్లో విద్వాంసులు, కవులు, ఐతే ధానుమూర్తి చెట్టుపేరు చెప్పుకుని కాయలమ్ముకోవడం లేదని, స్వయం పర్యితిథతో కవిగా రాణిస్తున్నాడని గోపాలరెడ్డిగారు ప్రకటించారు. ఈ కావ్యంలో

'సూర్యకాంతం నోరు
మూయించగలవారు
ముల్లోకములలేరు
ఓ కూనలమ్మా'

ఇది తనకు వచ్చినపర్యంగా పేరొక్కన్నాడు గోపాలరెడ్డిగారు.

రవిక తన 'పదాంజలి'ని కాసన మండలి సభ్యుడు శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తికి అంకితమిచ్చాడు. పదాలతో అంజలి, పాదాలకు అంజలి-అనే రెండర్థాలతో తనకావ్యానికి 'పదాంజలి' అనేపేరు పెట్టానని ఆయనన్నారు. 'రవిక' కూనలమ్మ కడిగానేగాక, సినిమా సమీక్షకుడుగానూ చెయ్యిదిరిగిన రచయిత నని శ్రీరామమూర్తిగారన్నారు.

శ్రీ ముదివర్తి కొండమాచార్యులు కావ్యంపై లఘుసమీక్ష చేశారు. శ్రీనగ భైరవ కోటేశ్వరరావు తనసహజప్రసంపాదోరణిలో, ఆరుద్ర కూనలమ్మకంటే. రవిక కూనలమ్మ బాగుందని అన్నాడు. నిజంగానే అన్నారా?

ధానుమూర్తి వృత్తిరీత్యా ఇంజనీరు. మెక్నాలజీలో డాక్టరేట్ పొందిన ప్రజ్ఞాశాలి; తిరుపతి ఇంజనీరింగ్ కాలేజీలో అధ్యాపకుడు. ఐతే ఆయన మేరన్నులో ఇంజనీరింగున్నా, హృదయంలో కవిత్వం వుంది. అది కూనలమ్మనుదాటి, ఇంకా ఎదిగి, తన సుందరమన కుతగిన కవిత నందించగలదని ఆశిద్దాం.

భా. జ. ప. జిల్లాసదస్సు

భారతీయ జనతాపార్టీ తొలి జిల్లా సదస్సు, 25 తేది ఆంధ్రసభ హాలులో జరిగింది. భా. జ. పా. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ టి. సూర్యప్రకాశరెడ్డి సదస్సు ప్రారంభించారు. నెల్లూరు కవీశ్వరులు డాక్టర్ పి. హెచ్. వరదయ్య అధ్యక్షించారు. రాష్ట్ర కార్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంగారు లక్ష్మణ్ మాట్లాడారు. ఎమ్మెల్యే శ్రీ ఎం. వెంకయ్యనాయుడు స్వాగతాదులు పలికారు.

జిల్లాలో పేరుకుపోతున్న కాంతిభ క్రమలను, దుర్భరంగా పున్న కరెంటుకొలతలను మెరుగుపరచాలని, తుపాన్ విధుల దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇస్క-వల్లే కాల్వలపై న్యాయ విచారణకు ఆదేశించాలని సదస్సు తీర్మానించింది. ఈ తీర్మానాలను చన్నుళ్లకు పెదకే కుండేళ్ళెక్కడున్నాయి?

తీర్మాల పార్టీ సదస్సుకు జనతాపార్టీ ముఖ్యులైన శ్రీ ఆనం వెంకటరెడ్డికాపి, పాత జనసాపార్టీ జిల్లా అధ్యక్షులైన శ్రీ ఆనం జక్తవత్సలంరెడ్డికాపి హాజరుకావడం వారి రాజకీయ దోబీ చెలిమి తెలియజేస్తుంది.

తర్వాత, కార్యవర్గ నియామకం జరిగింది. అధ్యక్షులుగా వై. సి. రంగారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఐ. దశరథరామారెడ్డి, ఎం. అన్నయ్యచౌదరి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పి. హెచ్. వరదయ్య, కార్యదర్శులుగా శ్రీ దువ్వూరు శేషయ్య, పి. నవనీత కృష్ణమూర్తి, కోశాధికారిగా చక్కా వెంకటశేషయ్యలు నియమితులయ్యారు.

అదేరోజు, భా. జ. పా. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలుకూడా నెల్లూరులో జరిగాయి. ★

ప్రశ్నోత్తరావళి

(3వ పేజీ కొరవ)

సత్యనారాయణ ఆ చిత్ర నిర్మాతలను కావలసినవారు, దాగస్వామికూడా వని విన్నాను.

టి. కుసుమ దువ్వూరివారిపాళెం

ఆర్. ఎల్. ఎస్ కాత్రి సర్వారావుపేట
కంచర్ల విజయకుమార్ చిరమన
పి. శ్రీనివాసరావు గూడూరు

పై పాఠకులు తెదగు సినిమారంగ చిరునామాలు తెలపకోరుతున్నారు.

ఈ వారు అడిగిన చిరునామాలు ఈ క్రింద ఇస్తున్నాను. ఈ శీర్షికవి వారం చిరునామాలు తెలుసుకునే ఎంక్వయిరీ కౌంటర్‌లా కాకుండా, సినీమారంగాన్ని గురించిన ఇతర విశేషాలు తెలుసుకో దానికి పాఠకులు ఇకమీదట ఉపయోగించుకుంటారని ఆశిస్తాను. వారం చిరునామాలు యే 'ఫిలింఫైర్' పేజీలు తిరగవేసినా దొరుకుతాయి కదా!

శ్రీదేవి, 152, ఉస్మాన్‌రోడ్, టి. నగర్. మద్రాసు-17 ఫోన్: 446490

ఆయుష్మతులు నెం. 1, హిందీ ప్రచార సభ స్ట్రీట్, టి. నగర్. మద్రాసు. 17 ఫోన్: 446327. కారద 3 పరస్వతి స్ట్రీట్, మహాలింగపురం, మద్రాసు - 34. ఫోన్: 422684. మంజరి 7, లక్ష్మికాంపి. టి. నగర్, మద్రాసు-17 ఫోన్: 447215. పి. హెచ్. రాజ్యలక్ష్మి (శంకరాభరణం), 151, పులియూర్ వన్నియార్ స్ట్రీట్, మద్రాసు-24. మహిత: 17, హిందీ ప్రచారసభ స్ట్రీట్, మద్రాసు. 17. ఫోన్: 447355. ఎన్. టి. రామారావు, 28, బజుల్లా రోడ్, టి నగర్, మద్రాసు 17. ఫోన్: 441589. కృష్ణ 38 వీరకంఠమెహరా స్ట్రీట్, టి నగర్, మద్రాసు-17 ఫోన్: 443598 గోకులాదాసు, 22, రాజారామ్ మెహతానగర్ మద్రాసు-28 ఫోన్: 412955. కృష్ణంరాజు 32, గిరిరోడ్, టి. నగర్, మద్రాసు-17. ఫోన్: 441804. గిరిదాసు, 29, లేడీ మాధవనాయుడు రోడ్, మహాలింగపురం, మద్రాసు24, ఫోన్: 422424. విజయచందర్, 11, కృష్ణారావు రోడ్, మద్రాసు 18, ఫోన్: 444692.

★

సినిమా

(8వ పేజీ కొరవ)

కాసరా' విడుదలయిన వెంటనే ఒక దిమ్మదిమ్మ జేమ్స్‌బాండ్ థ్రాంథ్ చిత్రాన్ని చిరంజీవితో తీయడానికి శ్రీకాంత్ పిక్చర్స్ వారు సన్నాహాలు చేస్తున్నారు. ★

జిల్లా వార్తలు - మరికొన్ని

చవటపాళెం స్కూలు శంకుస్థాపన

చవటపాళెం పంచాయతీలు కార్యక్రమాలకు నిలయమైన చౌటపాళెంగారు. కోవూరు తాలూకాలో పార్లపల్లిమజరా హరిజనవాడ. ఆగ్రామంలో పాఠశాల భవనానికిగాను శ్రీ మణిమాల కృష్ణారెడ్డి కొంతస్థలం ఉచితంగా యిచ్చారట. ఆస్థలంలో మొన్న 16 తేది కోవూరు బి. డి. ఓ. శ్రీ ఎం. వెంకటేశ్వర్లు భవననిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

తర్వాత జరిగిన చిన్నసభలో, గ్రామానికి మంచి నీటివసతి, రోడ్డువగైరా కనీస అవసరాలనుగూర్చి ఉపాధ్యాయుడు శ్రీ ఎ. శ్రీరాములు వివరించారు. ఆపాఠశాల భవననిర్మాణం త్వరలో పూర్తిచేస్తామని; మంచినీటిదాని, రోడ్డువగైరా అవసరాలు కూడా శీఘ్రంగా తీరుస్తామని బి. డి. ఓ. చెప్తూ, ఆ గ్రామంలోని హరిజనుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్న టీచరు శ్రీ ఎ. శ్రీరాములను అభినందించారు.

సూళ్ళూరుపేట కావ్యావిష్కరణ

శ్రీ పి. వి. నారాయణరావు రచించిన 'సుమనశతకం' కావ్యావిష్కరణ సభ 11 తేది సూళ్ళూరుపేటలో జరిగింది. శ్రీ కె. వి. రామచార్య అధ్యక్షత వహించారు. "రాజలక్ష్మి ఫౌండేషన్" కర్త శ్రీ రమణయ్య రాజా కావ్యాన్ని ఆవిష్కరించారు. శ్రీ మైలంగం వెంకటసుబ్రహ్మణ్యం కృతిని అంకితం తీసుకున్నారు. శ్రీ చల్లా రాధాకృష్ణశర్మ, శ్రీ పాలగుమ్మి పద్మరాజు, శ్రీమతి టి. సుజాతాదేవి తదితరులు మాట్లాడారు. తొలుత శ్రీ కె. పి. ప్రభాకరరావు స్వాగతం, చివర్న శ్రీ ఎం. రామగోపాలరెడ్డిగారు వందనాలు చెల్లించారు.

అంతరిక్షంలో అంబేడ్కర్

అంతరిక్షంలో అంటే అంతరిక్ష పరిశోధనా కేంద్రంలో, 'అంబేడ్కర్' అంటే అంబేడ్కర్ జయంతి శ్రీహరికోట షార్ లో 11 తేదీన షార్ సెంటర్ కంట్రోలర్ శ్రీ కె. వి. వరదా అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి జరిగింది. పార్లమెంటు సభ్యుడు పనసల పెంచలయ్య అంబేడ్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. మాజీ శాసనసభ్యుడు శ్రీ యం. మునుస్వామి, సూళ్ళూరుపేటలాయర్స్ శ్రీ బొద్దెపూరి వేణుగోపాలరెడ్డి, షార్ సెంటర్ ఎంప్లాయిస్ సంఘాధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరావు తదితరులు అంబేడ్కర్ కు నివాళులర్పించారు. శ్రీ డి. రామయ్య వందనాలతర్వాత లలిత సంగీతంతో సభ ముగిసింది.

అంబేడ్కర్ జయంతి జరపడం మంచిదే. మరి షార్ ఉద్యోగులెవ్వరైనా గాంధీజయంతికానీ, నెహ్రూజయంతి కానీ జరిపారా?

మన్నారుపోలూరు ఆటలు

సూళ్ళూరుపేట తాలూకా మన్నారుపోలూరులో వాణీ క్లబ్ వారు 10, 11 తేదుల్లో బాడ్మింటన్ పోటీలు జరిపారు. వీట్ని జిల్లాస్థాయి పోటీలన్నారు, కానీ అంతస్థాయిలో జరిగినట్లులేదు. మన్నారుపోలూరు జట్టుగెల్చింది; శ్రీహరికోట అరవోరయు టీమ్ రన్నర్స్ అయింది. విజేతలకు సూళ్ళూరుపేట యంగ్ మెన్ రిక్రియేషన్ క్లబ్ వారు బహుమతులంద చేశారు.

మన్నారుపోలూరులో ఉత్సాహ వంతంగా జరిగిన ఈ పోటీలను వాణీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎద్దుల సుబ్బారెడ్డి చక్కగా నిర్వహించారు. ఇప్పుడేముంది! వెంకటగిరి జమీందార్ల హయాంలో మూడాలి మన్నారుపోలూరు ప్రభ!

పొదలకూరు టీచర్ల ఎన్నిక

పొదలకూరుసమితి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఎన్నికలు 6 తేది జరిగాయి. జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ సి.హెచ్. లక్ష్మీనారాయణ సభకు అధ్యక్షించారు, జిల్లాకార్యదర్శి శ్రీ బాలసుబ్రహ్మణ్యం ఎన్నికలు నిర్వహించారు.

శ్రీ ఎస్. వి. చలపతిరావు అధ్యక్షుడుగా, శ్రీ ఎం. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఆత్మకూరు మరణం

ఆత్మకూరు కాంగ్రెస్ కార్యకర్త శ్రీ చిన్నవెంకటసుబ్బయ్య (68) 20 తేది మరణించారు.

ఆత్మకూరు తాలూకా కమ్యూనిష్టుల కంచుకోటగా వున్నరోజుల్లో వారికి ధైర్యంగా ఎదురు నిల్చినవారు వెంకటసుబ్బయ్య. ఆయన కొన్నాళ్ళు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా కూడా వున్నారు. మున్సయ్యేళ్ళుగా తిక్కపతినాయుడికి, ఆనం వారికి నమ్మిన మిత్రుడుగా వుండినవారు.

పెదపరియ ఆస్పత్రి

గూడూరు తాలూకా పెదపరియకు ఒక ప్రభుత్వ ఆస్పత్రి మంజూరైంది. దీనికి మాజీ ఎమ్మెల్యే శ్రీ నెల్లేటి గోపాలకృష్ణారెడ్డి 60 వేల విలువజేసే ఇల్లు దానం చేశారు; శ్రీ వి.వి. రాఘవరావు 40 వేల రూపాయలు విరాళం ఇచ్చారు.

ఈ ఆస్పత్రికి రాఘవరావుగారి భార్య స్వర్గీయ దానమతి పేరు పెట్టారట. ఆస్పత్రిలో ఒక డాక్టరు, లేడీడాక్టరు వుంటారు. గోపాలకృష్ణారెడ్డిగారు స్వగ్రామానికి ఆసుపత్రి [illegible]

[illegible] టీచర్ల [illegible] ఫెడరేషన్

[illegible] సమితి ఉపాధ్యాయుల ఫెడరేషన్ మూడునెలలుగా ముడిపడి వుండిందట. బి. డి. ఓ., ఇ. ఓ. అవమన్యము వగరెగనిమ్మరుగా చేస్తుండినారని ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వారి ఆరోపణ.

ఇప్పుడు ఇ. ఓ. గా శ్రీ గంగన్న, ఇన్ చార్జి బి. డి. ఓ. గా శ్రీ ఆర్. వి. సుబ్బారావు రావడంతో, ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ విజ్ఞప్తిమీద, ఐదురోజుల్లో తొంభైశాతం పే ఫిక్సేషన్ పూర్తిచేశారట. అందుకు టీచర్లపక్షంగా యు. టి. ఎఫ్. శాఖ ప్రధానకార్యదర్శి శ్రీ కె. నారాయణరెడ్డి కృతజ్ఞత తెలియజేస్తున్నారు.

○ ○ ○

బుచ్చిసమితిలోకూడా టీచర్ల పేఫిక్సేషన్ విషయం బి. డి. ఓ. శ్రీ వి. హెచ్. వెంకట్రాజు సమితి విద్యాశాఖ సిబ్బంది ఎంతో సహాయంచేశారట. వారికి, ఇందులో కృషిచేసిన శ్రీ ఎస్. కె. కాలేషా కు ఉపాధ్యాయుల తరపున శ్రీ ఎం. మల్లికార్జునరావు ధన్యవాదాలు చెప్తున్నారు.

కుష్ఠురోగులకు అన్నవస్త్ర దానం

పొదలకూరు రోడ్డులో అమంచర్ల వద్ద 'బెత్ సైదా' అనే కుష్ఠురోగుల కాలనీ వుంది. బిషప్ బాలస్వామిగారు నిర్మించిన కాలనీ అది. అందులో దాదాపు 250మంది కుష్ఠురోగులుంటున్నారు.

ఆ కాలనీలో మొన్న 4 తేది శ్రీరేబాల లక్ష్మీనరసారెడ్డి వస్త్రాన్నదానం చేశారు. ఆ రోజు నిజంగా ఆ 'సంఘబహిష్కృతు'లకు పండుగే! వాళ్ళ ఆనందం చెప్పనలవి కాదు. ఆర్. ఎల్. రెడ్డిగారిచ్చిన ధోవతులు చీరెలు వగైరాలు తీసుకుంటూ వారు కనబరచిన కృతజ్ఞత అంతా యింతా కాదు. పప్పు పాయసంలో వివమైన విందు భోజనం చేసి వాళ్ళెంతో సంతృప్తిచెందారు.

ఆర్. ఎల్. గారు నాలుగేళ్ళు ఈ వస్త్రాన్నదానం చేస్తున్నారట. ఐతే ఈసారి మాత్రం చిన్నసభ పెట్టారు. బెజవాడ గోపాలరెడ్డిగారు, బిషప్ బాలస్వామిగారు కొందరు కాలనీవాసులు ఆర్. ఎల్. రెడ్డిగార్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. కాలనీ వాసులు తమ సంతోషాన్ని ప్రకటించడానికి హాస్యనాటికలు కూడా వేశారు.

అటువంటి నిర్భాగ్యులకు చేసినసేవ గణనీయమైందీ, ప్రశంసనీయమైందిన్నీ.

వెంకటగిరి మంచినీటి పథకం

ఏళ్ళతరబడి మూలపడివుండిన వెంకటగిరి మంచినీటి పథకం పని ప్రారంభమైందని పార్లమెంట్ సభ్యుడు శ్రీ పనసల పెంచలయ్య తెలియ జేస్తున్నారు. ఈ పథకం కోసం ఎమ్మెల్యే శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి [illegible] ప్రయత్నంచేశారు. ఆపట్టణం, కొళాయిల్లో నీళ్ళువచ్చేదాకా నిలబడితే బాగుంటుంది.

బుచ్చి వైద్య ఉద్యోగులు

బుచ్చితాలూకా ప్రజారోగ్య వైద్యశాఖోద్యోగుల సంఘం ఇటీవల తురిమెర్ల ప్రాథమికారోగ్య కేంద్రంలో శ్రీ కె. సి. హెచ్. కొండయ్య అధ్యక్షతన సమావేశమై కొత్తకార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

అధ్యక్షుడుగా శ్రీ కె. వి. రత్నం (నార్తుమోపూరు), ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి సి.హెచ్. బాలసరస్వతి (పడమటిపాళెం), కార్యదర్శిగా శ్రీ వై. రామరెడ్డి (దువ్వూరు), సహాయ కార్యదర్శిగా శ్రీ ఆర్. ప్రకాశరావు (దగదర్తి), కోశాధికారిగా శ్రీ షేక్ ఇబ్రహీం (రేబాల); తాలూకా ప్రతినిధులుగా శ్రీ ఎన్. పైడిజాన్ (రేబాల), శ్రీ పి. వి. రాజు (జంగాలకండ్రిగ) ఎన్నికయ్యారు. ✱

M.B.,B.S., B.Tech.,

ఎంట్రెన్స్ తరగతులు మే 27 నుండి

For intensive coaching & individual attention join

శ్రీ వాణీ ట్యుటోరియల్

కాలేజి, (21-46 బాలాజీనగర్, నెల్లూరు)

Principal: D. V. RAU, M.A., M.Sc,

నెల్లూరు 1వ అ॥ జి॥ ము॥ కోర్టులో
E. P. 26 1975 O. S 228/1962
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ -పిటిషనరు (డి. హెచ్. ఆర్.)
హిమాయత్ అంజుమాన సంతపేట నెల్లూరు యొక్క సెక్రటరీ ఎస్. ఏ. ఖుద్దూస్ (-రెస్పాండెంటు జె డి ఆర్.)

ఈ నెంబరు డిక్రీ బాకీగాను, రెస్పాండెంటు తాలూకు సంతపేటలో వార్డు నెం. 11 రు డోరు నెం. 337/5 రు గల యిల్లు పట్టున గల కాళీ స్థలమును పై కోర్టులో తే 7-7-1980 దీ పగలు 11 గంటల నుండి వేలము వేయబడును

పిటిషనరు విలువ రూ 2,000/-
అమీనా విలువ రూ 2,000/-

-టి. సుందరరామిరెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E. P. 147/1978 O. S 173/1964
నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ -పిటిషనరు డి. హెచ్. ఆర్.
పనువులేటి వెంకాయమ్మ -రెస్పాండెంటు (జె.డి.ఆర్.)

ఈ డిక్రీ బాకీగాను రెస్పాండెంటు తాలూకు నెల్లూరు లక్ష్మీపురంలోని వార్డు నెం 3 రు డోరు (నెం. 273 ఏ) రు కొత్త డోరు నెం. 289 రు గల యిల్లు స్థలము పైకోర్టువద్ద 18-6-1980 తేదీన వేలము వేయబడును.

డిక్రీదారు విలువ రూ 30,000-00 లు
అమీనా విలువ రూ 60,000-00 లు

-టి. సుందరరామిరెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

రాజమండ్రి ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
E. P. 485/79 O. S. 134/75
Between :-
గరపాటి సూర్యారావు -వాది (DHR)
అండ్
కూటి బాబరావు and another -ప్రతివాదులు (JDRS(

యీ దిగువ షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి పై కోర్టువారి వలన తే 30-6-80 దీన వుదయం 11 గంటల లగాయితూ వేలం వేయబడును. పాడదలచినవారు పాడుకొనవచ్చును.

- షెడ్యూలు -

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి తాలూకా రాజమండ్రి సబు రిజిష్ట్రారులో చేరిన రాజానగరం పంచాయతి సమితిలో చేరిన దివాణ చెరువు గ్రామం తాలూకు యీ ప్రతివాదులకు హక్కు భుక్తములు గల జిరాయితీ సర్వే ఆర్. ఎస్. 675 రు యె 9-77 లు, జిరాయితీ సర్వే R. S. 676 రు యె 31-56 లు, మొత్తం యె 41-33 లులో పడమర వైపు యీ ప్రతివాదులకు హక్కుగల యె 10-00 లు (హె 4-047) భూమికి హద్దులు.

తూర్పు॥ వల్లభశెట్టి బాపాయమ్మ, వల్లభశెట్టి తమ్మయ్య, యర్రంశెట్టి లచ్చయ్య వగయిరాల భూమి. దక్షిణం॥ పుంత, పడమర॥ మన్నెగ గన్నెమ్మ, దాసరి వెంకటరత్నం, ఉత్తరం॥ ఆకోటి కొండయ్య భూమి.

యీ హద్దుల మధ్య స్థమయిన యె 10-00 (హె 4-047) లు భూమిన్నీ యిందులోవున్న నానావిధ వృక్షములు యీజమెంటు హక్కులు సహా యీ నెంబరు డిక్రీ బాకీకి వేలం కావలెను.

డి. హెచ్. ఆర్. విలువ రూ 10,000/-
అమీనా విలువ రూ 80,000/-
జె.డి.ఆర్. లు విలువ ఇవ్వలేదు.

-జి. నరసింహశాస్త్రి, డి. హెచ్. ఆర్. తరు అడ్వకేటు.

SUMMER DAY'S WERE MADE FOR
"TROVINE" SUITINGS
THE COOL IDEA FROM
Raymond's

Authorised Dealers
Modern Stores
TRUNK ROAD NELLORE.

పొలం అమ్మబడును

కోవూరు తాలూకా కొడవలూరు గ్రామంలో 20 ఎకరముల మాగాణిభూమి 2 ఫిల్టరు పాయింట్లతో చక్కని నీటివసతి గలిగి అమ్మకమునకు గలదు. వివరములకు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

గురిజాల రామయ్య,
మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన
కొడవలూరు - కోవూరు తాలూకా

తల్లిదండ్రులకు శుభవార్త!


L. K. G. మొదలు 7 వ తరగతి వరకు చదువుకొను బాలబాలికలను మా కాన్వెంటులో చేర్చుకొనెదము.

అనుభవముగల ఉపాధ్యాయులచే క్రమశిక్షణతోకూడిన ఉన్నతమైన విద్య బోధించబడును.

అడ్మిషన్లు ప్రారంభమైనవి.
స్కూలు ప్రారంభం : 5.6.80

శ్రీ సర్వోదయ కాన్వెంటు
బారకాసు - నెల్లూరు.

Prestige ప్రెస్టీజ్
ప్రెషర్ కుక్కర్లు



సేల్సు అండ్ సర్వీస్
బాబు ఎలక్ట్రానిక్స్
కాపువీధి - నెల్లూరు
ఫోను 1313

అందమైన
అచ్చు పనులకు
సారథి ప్రింటర్సు
యర్లవారివీధి, నెల్లూరు.

ఇస్కపల్లి విషాద గాథ

(5 వ పేజీ కొరవ)

మామూలై పోయాయట, ఈ అవమానా లంతా వారు మౌనంగా భరించారు; ఈ కష్టాలన్నింటినీ వారు సహనం వహించారు. ఈ మెతకదనంవల్ల తాము హరిజనులకు చులకనై పోయామని వారి అభిప్రాయం.

23 తేది దుర్ఘటనకు దారితీసిన రెండు తక్షణ సంఘటనలు పేర్కొనదగి వున్నాయి. నెలక్రితంకాబోలు ఒక పట్టపు యువతితో ఒక హరిజనుడు అక్రమ సంబంధం పెట్టుకొని, ఆమెతో కొన్ని రోజులు వేరేవూళ్లో కాపురంపెట్టి, చివరకు తన్ని తరిమేశాడట. ఆమెను పెళ్ళి చేసుకోవాలని పట్టపువాళ్ళు ప్రాధేయపడ్డారట. హరిజనులు వినలేదు. ఆ అమ్మాయి తిరిగా పట్టపుపాళెం పోలేదు; ఏమైందీ తెలియదు. ఈ సంఘటన పట్టపువాళ్ళ కడుపు మండించింది. రెండవది: 23తేది దుర్ఘటనకు వారంముందు సారాయి అంగడి వద్ద ఒక పట్టపువానిని హరిజనుడు చితక తన్నాడట. అదేమని అడిగితే ఆ రోజు వాడి నీళ్ళకువచ్చే పట్టపు స్త్రీల మీద వేధింపు ఎక్కువైందట. దాంతో నీళ్ళకు పోవడం మానేసి, పడవల్లో పక్కవూరి నుంచి తెచ్చుకుంటున్నారట. 21తేది ఈ కోవంగానే మరొక సంఘటన జరిగిందట. దానిమీద పట్టపువాళ్ళు పోలీసుకు, కలెక్టరుకు ఫిర్యాదు చేసుకున్నారట.

ఆ ఫిర్యాదు మీదకాబోలు 21 తేది పోలీసు పట్టపుపాళెం వచ్చిందట. దారిలో హరిజనులు కత్తులు బరిసెలు పట్టుకొని సిద్ధంగా వుంటినారని, హెడ్కానిస్టేబిల్ వారిని బెదిరించి పోయాడని చెప్తారు. పట్టపువాళ్ళు ఆయుధాలు సేకరించుకొని వున్నారని హరిజనులు చెప్పారట; కాని పాళెంపోయిన పోలీసుకు అటువంటిదేమీ కనపడినట్లులేదు. కోవూరు సి. ఐ. కూడా ఆరోజు పాళెం వెళ్ళివచ్చాడట. హరిజనులవద్ద మారణాయుధా లున్నవని, వాళ్ళు తరచు తమ పొలిమేరలలోకివచ్చి బెదిరింపులు సాగిస్తున్నారని పట్టపువాళ్ళు ఇన్స్పెక్టర్లగారికి చెప్పుకున్నారని, వాళ్ళు వినిపించుకోలేదని పట్టపువాళ్ళ ఆరోపణ. పరిస్థితి ఉద్రిక్తంగా వున్నట్లు గ్రహించి కాబోలు 22తేది రిజర్వుదళాన్ని పట్టపు పాళెం పంపారట. వాళ్ళు ఆరాత్రి పాళెం లోనే మకాం వేశారట.

పట్టపుపాళెంలో ఆర్. ఎస్. ఎస్. యూనిట్ వుందట. 23 తేది ఉదయం ఆ యువకులు బ్రిడ్జి సమీపంలో డ్రిల్ చేస్తున్నారట. ఈలోగా కొందరు హరిజనులు అక్కడకువచ్చి ఎర్రజండా పాతి, పోట్లాటకు తొడలు చరిచారట. ఒకటి రెండు రాళ్ళుకూడా విసిరారంటారు. దాంతో డ్రిల్ చేస్తున్న యువకులు, హరిజనులు తమ ఇళ్ళమీద పడబోతున్నారంటూ కేకలు పెడుతూ పాళానికి పరుగెత్తారట. దాంతో పట్టపువాళ్ళు సంఘటితులై మగవాళ్ళుచేతికి దొరికిన కర్రలు కటార్లతో, స్త్రీలు పిల్లలు మిరప్పొడి పొట్లాలతో బయలుదేరారట. చుట్టు ప్రక్కపాళెంవారు కూడా సమీకరణయ్యారేమో, వారి సంఖ్య రెండువేల దాకా వుంటుందన్నారు. మొదట పట్టపు వాళ్ళు, హరిజనులు రాళ్ళు విసురుకున్నారట. హరిజనులు రాళ్ళవర్షం ఎక్కువ చేయడంతో పట్టపువాళ్ళు జంకారట. ఈ లోగా ఆ స్థలానికి పోలీసువచ్చి నిలబడిందట. పడుకోకుంటే కాల్చేస్తామన్నారట. దాంతో పట్టపువాళ్ళు భయపడి వెనుదిరిగారట. హరిజనులకు హుషారెక్కువై, వారిలో ఐదుమంది ముందుకదూకి పారి పట్టపువార్ని బరిసెలతో పొడిచారట. పట్టపువాళ్ళు తెగించి, హరిజనులవద్దనున్న బర్సెలు పెరుక్కొని, ఆ ఐదుగురు హరిజనులను పొడిచి పరుగెత్తారట. తర్వాత కొంతసేపటికి తుపాకికాల్పులు వినిపించాయట. పదిహేను మంది పట్టపువాళ్ళు పిట్టలు పడ్డట్లు నేలమీద పడిపోయారట. తర్వాత మృతులను పోస్టుమార్టమకు, క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించడంవంటి తదనంతర కార్యక్రమం యధావిధిగా జరిగి పోయింది.

ఇక్కడొక కథనం, పట్టపువాళ్ళ పోట్లకు మరణించినవారి శవాలను హరిజనులు తమవారి గెమిట్లోకి తీసుకపోయి పెట్టుకున్నారని; అక్కడ కాల్పుల్లో చనిపోయిన వారి శవాలను పట్టపువాళ్ళు బ్రిడ్జివద్దకు చేర్చుకున్నారని; పట్టపువాళ్ళు తమవారను ముట్టడించారని రుజావుచేయుటకు హరిజనులు; హరిజనులు తమపాళెం దరిదాపులకు దండెత్తి వచ్చారని చాటుకొనుటకు పట్టపువాళ్ళు ఈపని చేశారని ఒక వదంతి. అదెంతవరకు నిజమో తెలియదు.

కాల్పులను గురించి, పోలీస్ పాత్రను గురించి కొన్ని అనుమానాలు, ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 22 తేదీయేపోయి మకాం పెట్టిన రిజర్వుపోలీసుదళం, 23తేది రెండు వర్గాలు సమరానికి సమాయత్తమవుతుంటే ఏమి చేస్తున్నది? నిరోధించే బలం లేక పోయిందా? కాల్పులు ఎప్పుడు జరిగాయి? హరిజనులనుచంపేటప్పుడా? తర్వాతనా? తర్వాతైవుంటే, వెనుదిరిగి పారిపోయే వారి మీద కాల్పుల అవసరం ఏమి కలిగింది? తమపై కక్షతో కాల్పులు జరిపారని, ఈ విషయంలో పోలీస్ పక్షపాత వైఖరి వహించిందని పట్టపువాళ్ళ ఆరోపణ. కాల్పులు జరిపించేవరు. రిజర్వుపోలీసా? సివిల్పోలీసా? వారిలో హరిజనులెవరన్నావున్నారా? ఇవన్నీ అక్కడ వినిపిస్తున్న ప్రశ్నలు. ఇవన్నీ విచారణలో తేలవలసినవి.

మొత్తం ఈసంఘటనలకు సంబంధించి అల్లూరు పోలీస్ అలక్ష్య వైఖరి కొట్ట వచ్చినట్లు కనబడుతుంది. అక్కడ ఇరు వర్గాలమధ్య వైషమ్యాలు పెరుగుతున్న పుడు, ఉద్రిక్తత హెచ్చుతున్నపుడు ఆ ఎస్. ఐ. ఏమిచర్యలు తీసుకున్నట్లు? కాల్పుల సమయంలో ఆయనకాని, సి.ఐ. కాని లేరట. పోలీస్ సకాలంలో సముచిత చర్యలు తీసుకొనివుంటే 23 తేది మృత్యు జకు, కాల్పులకు, పది నిండు ప్రాణాల బలికి ఆస్కారమే వుండేదికాదనేది సర్వ్వ వాదాంశం. అల్లూరు ఎస్. ఐ. ఖాదర్ మొహిద్దీన్ ఈ దుర్ఘటన తర్వాత సస్పెండు చేయబడ్డారు.

కలెక్టరు, ఎస్. పి. వగైరా అధికార వర్గము; ఎం. ఎల్. ఎ. శ్రీ జి. సుందర రామయ్య, శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, బి. కాం. అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామ చంద్రారెడ్డి ఇస్కపల్లి సందర్శించారు. నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి మాత్రం హైదరాబాద్నుండి కదలకుండా స్వయంగా చూడకుండా, తెలుసుకోకుండా కాల్పుల మీద న్యాయవిచారణ జరగాలంటూ ఒక పత్రికాప్రకటన జారీచేశారు. విచారణ ఏదైనా ఒకటే. కాల్పులు జరగకుంటే ఏమైవుండేది అన్నదే పరిశీలనాంశం.

మృతులు : హరిజనులు

దగ్గోలు బుజ్జయ్య (25) ఈదూరి చిన్నవ్వ (34) గంగపట్నం రమణయ్య (28) మంగలదారి కృపారావు (24). కాకాడి ఏసోబు (40) అనే హరిజనులు నెల్లూరు పెద్దాస్పత్రిలో మరుసటి రోజు మరణించారు.

పట్టపువాళ్ళు

అవుల అంజయ్య (35) కోమండారి మస్తానయ్య (35) తానేందారి అరుణయ్య (25) వాయిలి లచ్చమ్మ (30) కొండూరు చిన్నమ్మాయి (10) అనే బాలిక మరుసటి రోజు పెద్దాస్పత్రిలో చనిపోయింది.

ఈ దుర్ఘటనకు సంబంధించి 41 మంది పట్టపువాళ్ళను అరెస్టు చేశారు. హరిజనులలో అరెస్టులు లేవు. ★

జిల్లావార్తలు

(5 వపేజీ కొరవ)

30 వేల రూపాయలనష్టం వుండవచ్చునని అంచనా. ఆదేరోజు ఆత్మకూరు ముస్లిం వీధిలో ఇద్దరు ముస్లింల ఇళ్ళు తగులబడ్డాయి. పెళ్ళిఖర్చుల అది. గుడ్డలు, సామాన్లు దండిగా వున్నాయట, అన్నీ అగ్నిదేవుడు ఆహుతి చేసుకున్నాడు.

ఇక్కడొకమాట. ఆత్మకూరులో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఆత్మకూరు తాలూకాలో ఎక్కడ అగ్నిపుట్టినా, నెల్లూరునుంచి ఫైరింజన్ పోవాలి. అయ్యవారు వచ్చినదాకా, అమావాస్య ఆగదు కదా! లక్షరూపాయల విరాళం వస్తే, అక్కడొక దళం ఏర్పాటు చేస్తామన్నారట. ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామరెడ్డి తలచుకుంటే అదేమంత పెద్ద మొత్తమా? ★

జూన్ ఒకటో తేది

మారుతున్న అభిరుచులకు
అనుగుణంగా
జూన్ ఒకటో తేది నుంచి
కొత్తదనం సంతరిస్తున్నాము

సంతృప్తికరమైన రుచులు
సామర్థ్యంగల నిర్వహణ
సరిక్రొత్త రూపు రేఖలతో

మీ ముందుకు వస్తున్నాము.

జి. గోపాలయ్య,
ప్రొప్రయిటర్.

హోటల్ మురళీకృష్ణ
శాఖాహార కాఫీ, భోజనశాల
మద్రాసు బస్టాండు - నెల్లూరు
ఫోన్ : 2022

మురళీకృష్ణ క్యాంటీన్
శాఖాహార భోజనశాల
ప్రకాశంపంతులు బిల్డింగ్స్
మద్రాసుబస్టాండు - నెల్లూరు

జన్మదిన సంబరం

మా ముద్దుల పట్టి
మురళీకృష్ణ భవన్కు
ఏడాది నిండి
రెండో ఏడు వచ్చింది

ఈ జన్మదిన సంబరాన

స్నేహితులకు,
సన్నిహితులకు,
మా స్నేహాంజలులు

మురళీకృష్ణ భవన్

స్వీట్స్ సావరిన్ బిల్డింగ్స్
మద్రాసుబస్టాండు - నెల్లూరు.
ఫోన్ : 2144

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)